అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్లపల్లి, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయినపల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :15 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శుక్రవారం- 17 - అక్టోబర్ - 2025

## రష్యా చమురుకు చైనా కరెన్సీలో భారత్ చెల్లింపులు: రష్యా ఉప ప్రధాని



అది స్వల్పమేనని అలెగ్జాండర్ నోవాక్ వెల్లడి
చాలా లావాదేవీలు రూబుల్‌లో జరుగుతున్నాయన్న అలెగ్జాండర్
భారత్ చమురు కొనుగోలు చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేసిన అలెగ్జాండర్

## తెలంగాణ అడవుల్లో సినిమా షూటింగ్‌లు.. 24 గంటల్లోనే అనుమతులు



తెలంగాణలో సినిమా షూటింగ్‌లకు అటవీ ప్రాంతాల్లో అనుమతి
సుమారు 70 లొకేషన్లను గుర్తించిన అటవీ శాఖ అధికారులు
ఆన్‌లైన్‌లో దరఖాస్తు.. కేవలం 24 గంటల్లోనే పర్మిషన్లు
'ఫిలిమ్స్ ఇన్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక సింగిల్ విండో వెబ్‌సైట్
రోజుకు రూ.50 వేల ఫీజుతో చిత్రీకరణకు అవకాశం
సినీ, పర్యాటక రంగాలకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యం

## నెస్లేలో భారీగా ఉద్యోగాల కోత... 16,000 మంది ఇంటికి!




ప్రపంచవ్యాప్తంగా 16,000 ఉద్యోగాలకు కోత పెట్టనున్న నెస్లే
రాబోయే రెండేళ్లలో ఉద్యోగుల తొలగింపు పూర్తి
కఠినమైనా ఇది అవసరమైన నిర్ణయమన్న కొత్త సీఈఓ
ప్రకటనతో 8 శాతానికి పైగా ఎగిసిన కంపెనీ షేర్ల ధర
ఖర్చులు తగ్గించుకునేందుకు ఉద్యోగాల కోత అన్న సంస్థ

## గూగుల్ ఏపీకి వెళ్లడానికి కారణాలు ఇవే!: కర్ణాటక ఐటీ మంత్రి



గూగుల్ ఏపీకి వెళ్లడంపై కర్ణాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే కీలక వ్యాఖ్యలు
ఏపీ ప్రభుత్వం రూ.22,000 కోట్ల ప్రోత్సాహకాలు ఇచ్చిందని వెల్లడి
జీఎస్టీలో 100% రీయింబర్స్‌మెంట్, భూమి, నీటిపై భారీ డిస్కౌంట్లు
తాము ఇలాంటి రాయితీలిస్తే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారంటారని వ్యాఖ్య
బెంగళూరు జనాభా పెరుగుదలపై ఏపీ వలసదారులను ఉద్దేశించి పరోక్ష విమర్శలు

## చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం..


# ఏపీకి అండగా ఉంటాం

- కర్నూలు జిల్లా నన్నూరులో ప్రధాని మోదీ భారీ బహిరంగ సభ
- రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు వర్చువల్ శ్రీకారం
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఏపీలో శరవేగంగా అభివృద్ధి అని వెల్లడి
- చంద్రబాబు, పవన్ కల్యాణ్ నాయకత్వాన్ని కొనియాడిన ప్రధాని
- వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ఏపీ కీలక భాగస్వామి అని ప్రశంస
- రాయలసీమ అభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని హామీ



ఆంధ్రప్రదేశ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయడంతో అభివృద్ధి పరుగులు పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రూపంలో రాష్ట్రానికి శక్తిమంతమైన నాయకత్వం లభించిందని, ఈ డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో గత 16 నెలలుగా ఏపీ అపూర్వ ప్రగతి సాధిస్తోందని ప్రశంసించారు. గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో మిగతా..2లో

## ప్రతి భారతీయుడి బాగు కోసం శ్రీశైలంలో ప్రార్థించాను: ప్రధాని మోదీ



శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ప్రధాని మోదీ
దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేసినట్లు వెల్లడి
ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన ప్రధాని
మల్లన్నను దర్శించుకున్న నాలుగో ప్రధానిగా నరేంద్ర మోదీ
రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.

## ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే: నారా లోకేశ్



కర్నూలులో 'సూపర్ జీఎస్టీ' సభలో ప్రధాని మోదీపై మంత్రి లోకేశ్ ప్రశంసలు
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది డబుల్ ఇంజిన్ కాదు, బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని వ్యాఖ్య
నరేంద్ర మోదీ పేరుకు విజయం అన్నదే అర్థమని కితాబు
ప్రధాని సహకారంతోనే విశాఖ ఉక్కు, రైల్వే జోన్ సాధ్యమయ్యాయని వెల్లడి
సభకు హాజరైన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వాల కలయిక డబుల్ ఇంజిన్ సర్కార్ కాదని, ఇది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. వీరిద్దరి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అత్యంత వేగంగా ముందుకు దూసుకెళుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ఇది ప్రారంభం మాత్రమే

## 'డబుల్ ఇంజిన్ సర్కార్' వల్ల రాష్ట్రానికి రెట్టింపు ప్రయోజనం

- కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభ
- హాజరైన ప్రధాని మోదీ, గవర్నర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- సూపర్ సేవింగ్స్ ఆరంభమేనని, మరిన్ని పథకాలు రాబోతున్నాయని వెల్లడి
- ప్రధాని మోదీ దేశానికి దొరికిన అదృష్టమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి రెట్టింపు ప్రయోజనమని వ్యాఖ్య
- జీఎస్టీ తగ్గింపుతో 99% వస్తువులు 5% పన్ను పరిధిలోకి వచ్చాయని స్పష్టీకరణ



రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న 'జీఎస్టీ సూపర్ సేవింగ్స్' ఒక ప్రారంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో మరిన్ని ఆకర్షణీయమైన పథకాలు, సంస్కరణలు తీసుకు రానున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గురువారం కర్నూలు జిల్లా శివారు నన్నూరు సమీపంలో నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి మిగతా..2లో

## మోదీకి ట్రంప్ అంటే భయం.. అందుకే రష్యా ఆయిల్‌పై మౌనం: రాహుల్ గాంధీ



రష్యా నుంచి చమురు కొనబోమని మోదీ హామీ ఇచ్చారన్న ట్రంప్
మోదీకి ట్రంప్ భయం పట్టుకుందంటూ రాహుల్ ఎద్దేవా
సెప్టెంబర్‌లోనూ రష్యా నుంచే భారత్ అధికంగా చమురు దిగుమతి
ట్రంప్ ప్రకటనపై ఇంకా స్పందించని కేంద్ర ప్రభుత్వం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీకి ట్రంప్ అంటే భయం పట్టుకుందని ఆయన ఎద్దేవా చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లు నిలిపివేస్తుందని ట్రంప్ చేసిన ప్రకటనపై మిగతా..2లో


## బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్‌కు షాక్: '50% లోపే ఎన్నికలకు వెళ్లండి'

స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వ పిటిషన్ కొట్టివేత
50 శాతం పరిమితి దాటవద్దని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం
పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లవచ్చని ప్రభుత్వానికి సూచన
హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున జోక్యం చేసుకోలేమని వెల్లడి



: తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్?పీ) దాఖలు చేసింది. అయితే పిటిషన్?ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.


## 'నా ఆలోచనలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్



- పిన్నింటి విజయ్ కుమార్ రాసిన పుస్తకం 'నా ఆలోచనలు'
- కేసీఆర్ నాయకత్వం, తెలంగాణ ఉద్యమంపై రాసిన వ్యాసాల సంకలనం ఈ పుస్తకం
- చదవడం తగ్గుతున్న రోజుల్లో యువ రచయితలను ప్రోత్సహించాలని కేటీఆర్ పిలుపు

## నన్నూరు సభ వేదికగా... వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోదీ

- కర్నూలు జిల్లాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- మొత్తం రూ.13,340 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- రూ.9,449 కోట్లతో కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్లకు గ్రీన్ సిగ్నల్
- పలు రహదారి, రైల్వే, గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టులు ప్రారంభం
- పూర్తయిన పనులను జాతికి అంకితం చేసిన ప్రధాని




ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు భారీ ఊతం లభిం చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రంలో ఏకంగా రూ.13,340 కోట్ల విలువైన పలు కీలక ప్రాజెక్టు లకు శ్రీకారం చుట్టారు. కర్నూలు జిల్లా నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' సభ వేదికగా ఆయన ఈ అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారం భిం చారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రధాని మోదీ మిగతా..2లో

## రష్యా చమురుకు చైనా కరెన్సీలో భారత్ చెల్లింపులు: రష్యా ఉప ప్రధాని

రష్యా చమురుకు సంబంధించిన కొన్ని చెల్లింపులను భారత్ చైనా కరెన్సీ యువాన్‌లో జరిపిందని రష్యా ఉప ప్రధాన మంత్రి అలెగ్జాండర్ నోవాక్ పేర్కొన్నారు. అయితే, అధిక లావాదేవీలు రూబుల్స్‌లోనే జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు. యువాన్ రూపంలో చెల్లించిన మొత్తం స్వల్పమని ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. భారతదేశం తమ దేశం నుంచి చమురు కొనుగోలును కొనసాగిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారని ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ, భారత్‌పై తమకు నమ్మకం ఉందని, రష్యా నుంచి చమురు కొనుగోలు కొనసాగుతుందని అలెగ్జాండర్ అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న దేశాల్లో భారత్ రెండవ అతిపెద్ద దేశం. ఉక్రెయిన్‌పై రష్యా చర్యలు ప్రారంభించిన తర్వాతే ఈ చమురు కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయి. దీని కారణంగా రష్యాపై అమెరికా సహా పలు దేశాలు ఆంక్షలు విధించాయి. అప్పటి నుంచి వ్యాపార లావాదేవీల కోసం ప్రత్యామ్నాయ కరెన్సీలైన యువాన్, యూఏఈ దిర్హామ్ వినియోగం పెరిగింది. సెప్టెంబర్ నెలలో రష్యా నుంచి చమురు కోసం భారత్ 2.5 బిలియన్ యూరోలు వెచ్చించింది. ఇది అంతకు ముందు నెలతో పోలిస్తే 14 శాతం తక్కువ.

## తెలంగాణ అడవుల్లో సినిమా షూటింగ్‌లు.. 24 గంటల్లోనే అనుమతులు

తెలంగాణలో సినీ పరిశ్రమకు, పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాల్లో సినిమా షూటింగ్‌లకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకోసం సింగిల్ విండో విధానాన్ని ప్రవేశపెడుతూ, దరఖాస్తు చేసుకున్న కేవలం 24 గంటల్లోనే అనుమతులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయం సినీ నిర్మాతలకు సమయం, ఖర్చు రెండింటినీ ఆదా చేయనుంది.

'ఫిలిమ్స్ ఇన్ తెలంగాణ' పేరిట ప్రత్యేక వెబ్‌సైట్

ఈ నూతన విధానంలో భాగంగా 'ఫిలిమ్స్ ఇన్ తెలంగాణ' పేరుతో ప్రభుత్వం ఒక ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. షూటింగ్‌లకు అవసరమైన అన్ని అనుమతులను ఈ పోర్టల్ ద్వారానే పొందవచ్చు. అటవీ ప్రాంతాల్లో చిత్రీకరణ కోసం దరఖాస్తు చేసుకుంటే కేవలం 24 గంటల్లోనే అనుమతి లభిస్తుంది. ఒకవేళ ఏవైనా సాంకేతిక కారణాలతో ఆలస్యమైనా, ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం షూటింగ్ జరుపుకోవడానికి వెసులుబాటు కల్పించడం విశేషం.

సుమారు 70 లొకేషన్ల గుర్తింపు

అటవీ శాఖ అధికారులు సినీ పరిశ్రమ వర్గాలతో చర్చించి, షూటింగ్‌లకు అనువుగా ఉండే సుమారు 70 ప్రాంతాలను గుర్తించారు. వీటిలో వికారాబాద్, అమ్రాబాద్, నర్సాపూర్, వరంగల్, ఆదిలాబాద్‌లోని దట్టమైన అడవులతో పాటు హైదరాబాద్ శివార్లలోని 52 అర్బన్ ఫారెస్ట్ పార్కులు కూడా ఉన్నాయి. నారపల్లి నందనవనంలోని జింకల పార్కు, చిలుకూరు ఫారెస్ట్ ట్రెక్, కండ్లకోయ ఆక్సిజన్ పార్కు వంటివి ఈ జాబితాలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ లొకేషన్లలో చిత్రీకరణకు రోజుకు రూ.50 వేల రుసుమును ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు (ఎఫ్‌డీసీ) ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. గతంలో 'ఆర్ఆర్ఆర్' వంటి భారీ చిత్రంలోని కొన్ని కీలక సన్నివేశాలను వికారాబాద్ అడవుల్లో చిత్రీకరించారు. ఇప్పుడు హైదరాబాద్‌కు 60 నుంచి 100 కిలోమీటర్ల పరిధిలోనే అనేక సుందరమైన లొకేషన్లు అందుబాటులోకి రావడంతో చిత్ర పరిశ్రమకు ఇది ఎంతో ప్రయోజనకరంగా మారింది. ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి చార్మినార్ సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్‌ను నోడల్ ఆఫీసర్‌గా ప్రభుత్వం నియమించింది.

## నెస్లేలో భారీగా ఉద్యోగాల కోత... 16,000 మంది ఇంటికి!

ప్రముఖ అంతర్జాతీయ ఆహార ఉత్పత్తుల దిగ్గజం నెస్లే సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థలో పనిచేస్తున్న 16,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు గురువారం ప్రకటించింది. ఈ వార్త ఉద్యోగులను ఆందోళనకు గురిచేసినప్పటికీ, స్టాక్ మార్కెట్లో మాత్రం కంపెనీ షేర్ల ధర 8 శాతానికి పైగా పెరగడం గమనార్హం. ఈ ఏడాది సెప్టెంబర్‌లో నెస్లే చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా బాధ్యతలు చేపట్టిన ఫిలిప్ నవ్రతిల్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. "ప్రపంచం వేగంగా మారుతోంది. దానికి అనుగుణంగా నెస్లే కూడా వేగంగా మారాల్సిన అవసరం ఉంది. సిబ్బందిని తగ్గించడం కఠినమైన నిర్ణయమే అయినా, ప్రస్తుత పరిస్థితుల్లో ఇది తప్పనిసరి" అని ఆయన పేర్కొన్నారు. రాబోయే రెండేళ్లలో ఈ తొలగింపుల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ఉద్యోగాల కోతలో భాగంగా 12,000 వైట్ కాలర్ ఉద్యోగాలను, మరో 4,000 ప్రొడక్షన్, సప్లై చైన్ విభాగాల్లోని ఉద్యోగాలను తగ్గించనున్నారు. ఈ నిర్ణయం ద్వారా కంపెనీకి ఒక బిలియన్ స్విస్ ఫ్రాంకుల వరకు ఆదా అవుతుందని అంచనా వేస్తున్నారు. అంతేగాక 2027 చివరి నాటికి తమ పొదుపు లక్ష్యాన్ని 2.5 బిలియన్ల నుంచి 3 బిలియన్ స్విస్ ఫ్రాంకులకు పెంచుకుంటున్నట్లు నెస్లే వెల్లడించింది. గత తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను పరిశీలిస్తే, నెస్లే అమ్మకాలు 1.9 శాతం తగ్గి 65.9 బిలియన్ స్విస్ ఫ్రాంకులకు చేరాయి. ఇటీవలి కాలంలో కంపెనీలో అంతర్గత సమస్యలు, ఫ్రాన్స్‌లో బాటిల్ వాటర్ వివాదం వంటివి నెస్లే ప్రతిష్ఠను దెబ్బతీశాయి. ఈ నేపథ్యంలో, కొత్త సీఈఓ తీసుకుంటున్న దూకుడు నిర్ణయాలు కంపెనీ వృద్ధిని తిరిగి గాడిన పెడతాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అందుకే ఉద్యోగాల కోత ప్రకటనను పెట్టుబడిదారులు సానుకూలంగా స్వాగతించారు.

## ప్రతి భారతీయుడి బాగు కోసం శ్రీశైలంలో ప్రార్థించాను: ప్రధాని మోదీ


మొదటి పేజి తరువాయి

మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రధాని వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం యొక్క విశిష్టతను, చారిత్రక ప్రాముఖ్యతను అర్చకులు ప్రధానికి వివరించారు. అనంతరం ప్రధాని తన పర్యటనకు సంబంధించిన ఫోటోలను 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. ఈ పర్యటనతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నాలుగో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు ఈ ఆలయాన్ని సందర్శించారు. ప్రధానిగా మోదీ శ్రీశైలానికి రావడం ఇదే తొలిసారి. ఆలయ దర్శనం తర్వాత ప్రధాని మోదీ శ్రీశైలంలో ఉన్న శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. 1677లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ క్షేత్రాన్ని సందర్శించిన దానికి గుర్తుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి ధ్యాన మందిరాన్ని, శివాజీ విగ్రహాన్ని ప్రధాని పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులు దాని ప్రాముఖ్యతను మోదీకి వివరించారు.

## గూగుల్ ఏపీకి వెళ్లడానికి కారణాలు ఇవే!: కర్ణాటక ఐటీ మంత్రి

టెక్ దిగ్గజం గూగుల్ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు మొగ్గు చూపడం వెనుక ఉన్న అసలు కారణాలు ఇవేనంటూ కర్ణాటక ఐటీ శాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ ప్రభుత్వం గూగుల్‌కు భారీ ఎత్తున ప్రోత్సాహకాలు అందిస్తోందని, అందుకే ఆ సంస్థ ఏపీ వైపు చూస్తోందని అన్నారు. ప్రియాంక్ ఖర్గే మాట్లాడుతూ, "గూగుల్ ఏపీకి వెళ్లడానికి చాలా కారణాలు ఉన్నాయి. అక్కడి ప్రభుత్వం ఆ సంస్థకు ఏకంగా రూ.22,000 కోట్ల విలువైన ప్రోత్సాహకాలను ఇచ్చింది" అని తెలిపారు. కేవలం నగదు ప్రోత్సాహకాలే కాకుండా అనేక రాయితీలను కూడా ఏపీ ప్రభుత్వం అందిస్తోందని ఆయన వివరించారు. రాష్ట్ర జీఎస్టీలో 100 శాతం రీయింబర్స్‌మెంట్, కంపెనీకి కేటాయించిన భూమిపై 25 శాతం డిస్కౌంట్, నీటి టారిఫ్‌లో కూడా 25 శాతం రాయితీ కల్పిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వీటికి అదనంగా, విద్యుత్ ట్రాన్స్‌మిషన్‌ను 100 శాతం ఉచితంగా అందిస్తున్నారని ఖర్గే ఆరోపించారు. ఈ విషయాలన్నీ బయటకు రావని, కేవలం 'గూగుల్ వచ్చింది' అని మాత్రమే పత్రికల్లో వార్తలు రాస్తారని ఆయన అన్నారు. "అదే మేము కర్ణాటకలో ఇన్ని రాయితీలు ఇస్తే, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేస్తున్నారని విమర్శిస్తారు కదా?" అని ఆయన ప్రశ్నించారు. అనంతరం బెంగళూరు జనాభా పెరుగుదల అంశాన్ని ప్రస్తావిస్తూ, "బెంగళూరులో జనావాసం ఎక్కువ అవుతోందని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చి ఇక్కడ ఉద్యోగాలు చేస్తే జనావాసం ఎక్కువ అవుతుంది కదా?" అంటూ ఎత్తిపొడిచారు.

## 'నా ఆలోచనలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువ రచయితలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ నాయకుడు పిన్నింటి విజయ్ కుమార్ రాసిన వ్యాసాల సంకలనం 'నా ఆలోచనలు' పుస్తకాన్ని ఆయన తెలంగాణ భవన్‌లో ఆవిష్కరించారు. పార్టీ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, పుస్తక పఠనం అలవాటు తగ్గిపోతున్న ప్రస్తుత కాలంలో విజయ్ కుమార్ వంటి యువకులు పుస్తకాలు రాయడం అభినందనీయమన్నారు. తెలంగాణ ఉద్యమం, ప్రాంతీయ, జాతీయ అంశాలపై విజయ్ కుమార్‌కు మంచి అవగాహన ఉందని, ఆయన వ్యాసాల్లో అది స్పష్టంగా కనిపిస్తుందని ప్రశంసించారు. గొప్ప సామాజిక స్పృహతో, కేసీఆర్ నాయకత్వంపై ఉన్న నమ్మకంతో రాసిన ఈ వ్యాసాల సంకలనాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం రచయిత విజయ్ కుమార్‌ను కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలు రచయితకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌తో పాటు శేరి సుభాష్‌రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు, కేయూ బీఆర్ఎస్వీ ఇంచార్జి జెట్టి రాజేందర్ తదితరులు పాల్గొని విజయ్ కుమార్‌ను అభినందించారు.

# చంద్రబాబు, పవన్ విజన్ అద్భుతం.. ఏపీకి అండగా ఉంటాం

మొదటి పేజి తరువాయి

ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.

రూ.13,429 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ఈ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన, చేపట్టనున్న రూ.13,429 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు వర్చువల్ విధానంలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. విద్యుత్, రైల్వే, జాతీయ రహదారులు, రక్షణ రంగాలకు చెందిన ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో కనెక్టివిటీని బలోపేతం చేస్తాయని, పరిశ్రమలకు ఊతమిచ్చి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆయన వివరించారు. ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల వల్ల కర్నూలుతో పాటు పరిసర ప్రాంతాలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు.

చంద్రబాబు, పవన్‌లపై ప్రశంసల వర్షం

రాష్ట్ర నాయకత్వంపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. "ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. వారికి కేంద్ర ప్రభుత్వ పూర్తి సహకారం కూడా ఉంది. వీరి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతోంది" అని అన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలుగులో "సోదర సోదరీమణులకు నమస్కారం" అంటూ ప్రసంగాన్ని ప్రారంభించిన మోదీ, అహోబిళం, మహానంది, మంత్రాలయం స్వాముల ఆశీస్సులు కోరుకుంటున్నట్లు



తెలిపారు. తన జన్మస్థలమైన గుజరాత్‌లోని సోమనాథుడిని, కాశీ విశ్వనాథుడిని, శ్రీశైలం మల్లికార్జున స్వామిని స్మరించుకున్నారు.

డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ప్రగతి పరుగులు

ఢిల్లీ, అమరావతి కలిసి పనిచేస్తుండటంతో అభివృద్ధి వేగంగా సాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "గత 16 నెలల్లో డబుల్ ఇంజిన్ సర్కార్ కారణంగా ఏపీ అనూహ్య ప్రగతి సాధిస్తోంది. 2047 నాటికి మన దేశం వికసిత భారత్‌గా మారాలన్న లక్ష్యంలో ఆంధ్రప్రదేశ్ తన వంతు కీలక సహకారం అందిస్తోంది. 21వ శతాబ్దం 140 కోట్ల భారతీయులది" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలే ప్రాధాన్యంగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని, అభివృద్ధే తమ విధానమని స్పష్టం చేశారు.

రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే రాయలసీమ అభివృద్ధి చాలా ముఖ్యమని ప్రధాని నొక్కిచెప్పారు. ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు ప్రాజెక్టులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఓర్వకల్లు, కొప్పర్తిలలో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక కారిడార్లు రాయలసీమ రూపురేఖలను మారుస్తాయని, ఇక్కడ పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన వివరించారు.

పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ

ఆంధ్రప్రదేశ్, భారతదేశ అభివృద్ధిని ప్రపంచమంతా గమనిస్తోందని ప్రధాని అన్నారు. గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చిందని గుర్తుచేశారు. "అమెరికా వెలుపల తమ అతిపెద్ద పెట్టుబడిని ఏపీలో పెడుతున్నట్లు గూగుల్ సీఈఓ స్వయంగా చెప్పారు. విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్, డేటా సెంటర్, సబ్-సీ కేబుల్ వంటి భారీ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఈ సబ్-సీ కేబుల్ వ్యవస్థకు విశాఖ గేట్‌వేగా మారనుంది" అని మోదీ తెలిపారు.

ఇంధన రంగంలో ఏపీ కీలక పాత్ర

దేశ ఇంధన భద్రతలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధాని కొనియాడారు. గతంలో దేశంలో విద్యుత్ సంక్షోభాలు ఉండేవని, ఇప్పుడు తమ ప్రభుత్వం క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిలో రికార్డులు సృష్టిస్తోందని అన్నారు. దేశంలో తలసరి విద్యుత్ వినియోగం 1400 యూనిట్లకు పెరిగిందని, ప్రతి ఇంటికి, పరిశ్రమకు సరిపడా విద్యుత్ అందుబాటులో ఉందని చెప్పారు. చిత్తూరు ఎల్‌పీజీ బాట్లింగ్ ప్లాంట్ రోజుకు 20 వేల సిలిండర్లు నింపే సామర్థ్యంతో పనిచేస్తోందని, సహజవాయువు పైప్‌లైన్‌తో 15 లక్షల ఇళ్లకు గ్యాస్ సరఫరా అవుతుందని వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

మొదటి పేజి తరువాయి

వ్యవసాయ, రెవెన్యూ, పౌర సరఫరాలు, రవాణా శాఖల సమన్వయంతో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతోపాటు సన్న వడ్లకు ఇచ్చే రూ.500 బోనస్ కూడా రైతుల ఖాతాల్లో వెంట వెంటనే జమ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని, ప్రతి కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ, సమన్వయానికి ఒక్కో అధికారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని మంత్రివర్గం ఆదేశించిందని చెప్పారు.

మెట్రో రైలుపై అధికారుల కమిటీ

హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వివరించారు. మెట్రో పార్ట్-2ఏ, పార్ట్-2బీ విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను.. పీపీపీ మోడల్‌లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయమై చర్చించామని, దీని



సాధ్యాసాధ్యాలపై లోతుగా అధ్యయనం చేసేందుకు ఉన్నత అధికారుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. సీఎస్ చైర్మన్‌గా ఏర్పాటు చేసే ఈ కమిటీలో ఆర్థిక, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శులు, న్యాయ శాఖ కార్యదర్శి, మెట్రో ఎండీ, పట్టణ రవాణా ప్రభుత్వ సలహాదారు సభ్యులుగా ఉంటారన్నారు. అధికారుల కమిటీ తన రిపోర్టును ఆర్థిక వనరుల సమీకరణ క్యాబినెట్ సబ్ కమిటీకి అందిస్తుందని, కమిటీ సిఫారసుల ఆధారంగా మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించిందని చెప్పారు.

మంత్రివర్గ సమావేశంలో నిర్ణయాలు ఇవే!

హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లలో 3 వ్యవసాయ కాలేజీలు.

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి డిసెంబరు 9 నాటికి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబరు 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయం. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులోని ఏన్కూర్ మార్కెట్ యార్డ్‌కు పది ఎకరాల భూమిని కేటాయిస్తూ క్యాబినెట్ తీర్మానం. నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయానికి మరో 7 ఎకరాల భూమి కేటాయింపు. నల్సార్ యూనివర్సిటీ అడ్మిషన్లలో ఇప్పుడు తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతానికి పెంచాలని తీర్మానం. రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో రూ.10,547 కోట్లతో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణ టెండర్లకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీయ రహదారులు, జిల్లా, మండల కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలు,

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ సర్కార్‌కు షాక్: '50% లోపే ఎన్నికలకు వెళ్లండి'

మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం ఈ అంశం హైకోర్టులో పెండింగ్?లో ఉన్నందునా విచారణకు స్వీకరించలేమని స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీవో నంబర్ 9 పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్ఎల్?పీ దాఖలు చేసింది. ఈపిటిషన్ పై ఇవాళ విచారణ జరిపిన జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం ఈ పిటిషన్ ను కొట్టేసింది. కావాలనుకుంటే ప్రభుత్వం పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్లవచ్చని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని హైకోర్టుకు సూచించింది. మెరిట్స్ ప్రకారం విచారణ కొనసాగించాలని పేర్కొంది.

హైకోర్టు నిర్ణయంలో సహేతుక కారణాలు లేవు

ప్రభుత్వం తరఫున న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తూ.. తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల పెంపుపై పార్టీలన్నీ ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయన్నారు. తెలంగాణ బీసీ బిల్లులకు రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. రిజర్వేషన్లు నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, శాస్త్రీయంగా కుల సర్వే నిర్వహించామన్నారు.డేటా బేస్ ఆధారంగా రిజర్వేషన్?లు నిర్ణయించుకోవచ్చని ఇందిరా సహాని కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని దేశంలో ఎక్కడా లేనివిధంగా పకడ్బందీగా సర్వే నిర్వహించామని కోర్టుకు తెలిపారు. గవర్నర్ బిల్లు



పెండింగ్?లో పెట్టడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని ఏకాభిప్రాయంతో ఆమోదించిన బిల్లును గవర్నర్ పెండింగ్?లో పెట్టారని కోర్టుకు వివరించారు. బిల్లును ఛాలెంజ్ చేయకుండా బిల్లు ద్వారా విడుదల చేసిన జీవోను సవాల్ చేశారని రిజర్వేషన్లను పెంచుకునే సౌలభ్యం ఇందిరా సహానీ జడ్జిమెంట్?లో 9 మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు విధించిన ట్రిపుల్ టెస్ట్ కండిషన్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిందన్నారు. డెడికేటెడ్ కమిషన్ ద్వారా సర్వే జరిపి, అన్ని వర్గాలతో విస్తృత సంప్రదింపులు జరిపి ఎంపరికల్ డేటా సేకరించిందని, కమిషన్ సిఫారసు ప్రకారం రిజర్వేషన్లు నిర్ణయించామన్నారు. బీసీ జనాభా డేటా ఆధారంగానే బీసీల రిజర్వేషన్లు పెంచినట్టు కోర్టుకు వివరించారు. దీనిపైన స్టే ఎలా విధిస్తారు? హైకోర్టు మధ్యంతర తీర్పులో ఎలాంటి సహేతుక కారణాలు లేవన్నారు. ఎంపరికల్ డేటా ద్వారా ట్రిపుల్ టెస్ట్ నిర్వహించి రిజర్వేషన్లు పెంచుకోవచ్చని గౌలి కేసులో సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందన్నారు.

తెలంగాణలో అలాంటి ఏరియాలు లేవు:

ప్రతివాది మాధవరెడ్డి తరఫున న్యాయవాది వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండకూడదని సుప్రీంకోర్టు అనేక సందర్భాల్లో స్పష్టం చేసిందని షెడ్యూల్డ్ ఏరియా, గిరిజన ప్రాంతాలలో మాత్రమే 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకునేందుకు అనుమతి ఉందని వాదించారు. జనరల్ ఏరియాలలో రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచడానికి వీలులేదని తెలంగాణలో అలాంటి షెడ్యూల్ ఏరియాలు లేవన్నారు. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు ఇదే తీర్పు వెల్లడించిందని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్?లో కూడా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల పెంపును తిరస్కరించిందన్నారు.

హైకోర్టు వైపు అందరి చూపు:

బీసీ రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో ఉన్న ఒక ఆప్షన్ పూర్తయింది. సర్వోన్నత న్యాయస్థానం కూడా హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచించడంతో ఇప్పుడు అందరి చూపు హైకోర్టువైపు మళ్లింది. ఈ అంశంలో ఇప్పటికే విచారణ జరుపుతున్న హైకోర్టు తదుపరి విచారణ ఆరు వారాలకు వాయిదా వేస్తూ గతంలో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. అయితే సుప్రీంకోర్టు నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయబోతోంది? హైకోర్టులో ఎలాంటి వాదనలు వినిపించబోతోంది అనేది ఉత్కంఠగా మారింది.

## నన్నూరు సభ వేదికగా... వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

రూ.9,449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయగా, మరో రూ.1,704 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన రూ.2,276 కోట్ల విలువైన పనులను ఆయన జాతికి అంకితం చేశారు.

రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట

కొత్తగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులలో రాయలసీమ అభివృద్ధికి కీలకమైన ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్‌లు ఉన్నాయి. వీటి నిర్మాణానికి రూ.4,920 కోట్లు కేటాయించారు. కర్నూలులో విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి రూ.2,880 కోట్లతో ఏర్పాటు చేయనున్న విద్యుత్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థకు కూడా ప్రధాని పునాదిరాయి వేశారు. వీటితో పాటు, రూ.960 కోట్లతో సబ్బవరం-షీలానగర్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి, రూ.493 కోట్లతో కొత్తవలస-విజయనగరం మధ్య నాలుగో రైల్వే లైన్‌కు, రూ.184 కోట్లతో పెందుర్తి-సింహాచలం నార్త్ మధ్య రైల్వే ఫ్లైఓవర్ లైన్‌కు శంకుస్థాపన చేశారు.

ప్రారంభమైన, జాతికి అంకితమైన ప్రాజెక్టులు

ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా పలు పూర్తయిన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. రూ.286 కోట్లతో నిర్మించిన కడప-నెల్లూరు-చునియంపల్లి రహదారులను, రూ.593 కోట్లతో పూర్తి చేసిన పీలేరు-కాలూరు సెక్షన్ నాలుగు లేన్ల రహదారిని ప్రారంభించారు. అంతేకాకుండా, రూ.546 కోట్ల విలువైన కొత్తవలస-కోరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను, రూ.1,730 కోట్లతో నిర్మించిన శ్రీకాకుళం-అంగుల్ సహజవాయువు పైప్‌లైన్‌ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక, రవాణా రంగాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అధికారులు తెలిపారు.

## ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే: నారా లోకేశ్

మొదటి పేజి తరువాయి



గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. "నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే" అని అన్నారు. భారతదేశాన్ని ప్రధాని మోదీ తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతున్నారని లోకేశ్ కొనియాడారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా మోదీ 25 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్నారని గుర్తుచేశారు. మొదటి ఏడాది నుంచి ఇప్పటివరకు అదే స్ఫూర్తితో పనిచేస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. "నమో అంటే దేశ ప్రజల నమ్మకం. ప్రజలకు ఆయనపై ఉన్న నమ్మకమే ఆయన బలం" అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ అందించిన సహకారం వల్లే విశాఖపట్నం ఉక్కు పరిశ్రమను కాపాడుకోగలిగామని, విశాఖ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసుకోగలిగామని లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ ప్రయోజనాలు, పెట్టుబడులు, పొదుపు పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు.

## మోదీకి ట్రంప్ అంటే భయం.. అందుకే రష్యా ఆయిల్‌పై మౌనం: రాహుల్ గాంధీ

మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వం ఇంకా స్పందించక ముందే రాహుల్ ఈ విమర్శలు చేయడం గమనార్హం. ప్రధాని నరేంద్ర మోదీని 'గొప్ప వ్యక్తి' అని, భారత్‌ను 'అద్భుతమైన దేశం' అని పొగిడిన ట్రంప్, అదే సమయంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేయబోమని మోదీ తనకు హామీ ఇచ్చారని సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఈ ప్రక్రియ వెంటనే పూర్తికాదు. కానీ త్వరలోనే ముగుస్తుంది. వారు తక్కువ సమయంలోనే రష్యా నుంచి చమురు కొనడం ఆపేస్తారు" అని ట్రంప్ విలేకరులతో అన్నారు. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఘాటుగా స్పందించారు. "ప్రధాని మోదీకి ట్రంప్ అంటే భయం" అంటూ విమర్శనాస్త్రాలు సంధించారు. "రష్యా నుంచి ఆయిల్ కొనబోమని చెప్పే నిర్ణయాన్ని, ఆ ప్రకటనను కూడా ట్రంప్‌కే వదిలేశారు. ఎన్నిసార్లు అవమానించినా అభినందన సందేశాలు పంపుతూనే ఉన్నారు. ఆర్థిక మంత్రి అమెరికా పర్యటనను కూడా రద్దు చేశారు" అని రాహుల్ ఆరోపించారు. గత సెప్టెంబర్ నెలలో కూడా భారత్ తన మొత్తం ముడిచమురు దిగుమతుల్లో 34 శాతం రష్యా నుంచే కొనుగోలు చేసింది. భారత్ ఇప్పటికీ రష్యాకు అతిపెద్ద చమురు కొనుగోలుదారుగా కొనసాగుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు అమెరికా నుంచి సరైన ధరకు లభిస్తే సుమారు 12-13 బిలియన్ డాలర్ల విలువైన ముడిచమురు, సహజ వాయువును దిగుమతి చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. ప్రస్తుతం వాషింగ్టన్‌లో ఇరు దేశాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఈ పరిణామాలు రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నాయి.

## గుజరాత్‌లో కీలక పరిణామం... ముఖ్యమంత్రి మినహా మంత్రులంతా రాజీనామా!



గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పరిణామం చోటు చేసు కుంది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా మిగిలిన మంత్రులందరూ తమ పదవులకు రాజీనామా చేశారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు మార్గం సుగమం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12:39 గంటలకు నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనుంది. "ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తన మంత్రివర్గాన్ని శుక్రవారం మధ్యాహ్నం విస్తరించనున్నారు" అని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది.దమంత్రివర్గంలో దాదాపు 10 మంది కొత్త వారికి అవకాశం లభించవచ్చని బీజేపీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు తెలిపారు. అంతేకాకుండా, ప్రస్తుత ఉన్న మంత్రుల్లో దాదాపు సగం మందిని మార్చే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం గుజరాత్ మంత్రివర్గంలో ముఖ్యమంత్రితో సహా మొత్తం 17 మంది మంత్రులు ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది క్యాబినెట్ ర్యాంకు మంత్రులు కాగా, మిగిలిన వారు సహాయ మంత్రులుగా కొనసాగుతున్నారు.


# సంపాదకీయం

## విద్యాధామాల్లో రెక్కలు తెగుతున్న స్వేచ్ఛ

ప్రతి ప్రశ్నకు సమాధానం కోసం మనం ఎఐను ఆశ్రయిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడిగేందుకు ఎఐ సహాయాన్ని పొందలేమూ? అశోక విశ్వవిద్యాలయ విద్యా కుటుంబానికి చెందిన బిభ్‌చందాని లేఖను చదివినప్పుడు నా మనసులో మెదిలిన మొదటి ఆలోచన అది. బిభ్‌చందాని బహిరంగంగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నప్పటికీ ఆయన లేఖను సానుభూతితో చదివాను. ప్రథమ శ్రేణి లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరిచేందుకు, నిజంగా లాభాపేక్ష లేకుండా సకల వసతులు, సదుపాయాలు సమకూర్చిన అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ప్రతి ఒక్కరి, ముఖ్యంగా దాని నుంచి తమ పిల్లలు లబ్ధి పొందుతున్న నా లాంటి తల్లిదండ్రుల గౌరవానికి సంపూర్ణంగా అర్హులు. బిభ్‌చందాని ఒక అస్పష్టమైన, తప్పుడు తార్కికతతో కూడిన ప్రశ్న అడగడం నాకు విచారం కలిగించింది. 'లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలు అన్నీ స్వతస్సిద్ధంగా క్రియాశీలమైనవా? క్రియాశీలత వాటి ముఖ్య కర్తవ్యమా?' కాదు అనేదే దీనికి ఇవ్వగల సమాధానం. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇతర విశ్వవిద్యాలయాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులు 'అశోక'కు ఆదర్శమూ, ప్రమాణమూ ఎలా అవుతాయి? ఏది ఏమైనప్పటికీ ఒక విశ్వవిద్యాలయం స్వాభావిక క్రియాశీలతతో వ్యవహరించడమంటే ఏమిటి? విశ్వవిద్యాలయం ఒక సంస్థగా క్రియాశీల కార్యకర్తగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉండదూ? బిభ్‌చందాని ఈ ప్రశ్నను, తాను ధర్మకర్తగా ఉన్న విశ్వవిద్యాలయంలోని వందలాది అధ్యాపకుల%-% దేశంలోనే అత్యుత్తమమైనవారు%-% ను కాకుండా ఒక చాట్ బాక్స్‌ను అడగడం నన్ను విస్మయపరిచింది. బిభ్‌చందాని అడగవలసిన ప్రశ్నలు: లిబరల్ ఆర్ట్స్ విద్య తన స్వభావ రీత్యా ఏదో ఒక విధమైన క్రియాశీలతను ప్రోత్సహిస్తుందా? అయినప్పుడు లిబరల్ ఆర్ట్స్ విద్యను బోధించే విశ్వవిద్యాలయం ఆ క్రియాశీలతతో ఎలా వ్యవహరించాలి? సమాజాన్ని బాధిస్తున్న సమస్యలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో చేర్చడం ద్వారా వాటి పరిష్కారానికి క్రియాశీలంగా పని చేయాలా? అటువంటి నిమగ్నతను కేంపస్ సంస్కృతిలో ప్రోత్సహించాలా? కేంపస్‌లోను, కేంపస్ వెలుపల అటువంటి క్రియాశీల కార్యకలాపాలలో పాల్గొనేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని అనుమతించాలా? ఇవన్నీ ఏ సంస్థకు అయినా, ముఖ్యంగా ఏ విద్యా సంస్థకు అయినా సాధారణ ప్రశ్నలే. ఉత్తమ విద్య ఏదైనా విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలి. ఉత్సుకత, ప్రశ్నించడం, విశాల దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, శ్రద్ధ, సృజనాత్మకతతో కూడిన విచారణ స్ఫూర్తిని పెంపొందించాలి. గ్రహించిన జ్ఞానాన్ని ప్రశ్నించడాన్ని, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాన్ని నిలదీయడాన్ని నేర్పాలి. విద్య స్వతస్సిద్ధంగా విధ్వంసకమైనదని బ్రెజీలియన్ విద్యావేత్త, తత్వవేత్త %ఘ్రుబశ్రీశీ ఖీతీవఱతీవ% అన్నారు. ఈ విద్యా ధర్మాన్ని లిబరల్ ఆర్ట్స్ విద్య మరింత ముందుకు తీసుకెళుతుంది. తమ విమర్శనాత్మక ఆలోచనను సొంత జీవితాలకు, సమాజానికి వర్తింపచేసేలా విద్యార్థులను పురిగొల్పుతుంది. అందుకు అవసరమైన శిక్షణనిస్తుంది. తమలోను, తోటివారిలోను ఉన్న దురభిప్రాయాలు, సమాజంలోని ఆధిపత్యవర్గాల ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా చేస్తుంది. ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్ లాంటి రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంలో మరింత ముందుంటారు. రాజకీయ అధికార ప్రాబల్య ప్రాభవాలను నిత్యం నిశితంగా ప్రశ్నించడం వారి మేధో కర్తవ్యం కదా. లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం దేనికైనా వేయవలసిన ప్రశ్న ఇది: 'తన బోధనకు ముందున్న పరిస్థితులు, బోధన పర్యవసానాలతో విశ్వవిద్యాలయం ఎలా వ్యవహరించాలి? ఈ విద్యను బోధించేవారు విమర్శనాత్మకంగా, నిష్పాక్షికంగా, విశాల దృక్పథంతో ఆలోచించగలిగినవారు అయినప్పుడే నాణ్యమైన లిబరల్ ఆర్ట్స్ విద్య సమకూరుతుంది. బోధనా సంస్థ భావాల స్వేచ్ఛా వినిమయాన్ని ప్రోత్సహించడమనేది కూడా చాలా ముఖ్యం. మానవీయ శాస్త్రాల విద్య సొంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యమున్నవారిని, తమ విశ్వాసాలకు అనుగుణంగా నిజజీవితంలో ప్రవర్తించగల దృఢ వ్యక్తిత్వమున్న వారిని రూపొందించేదిగా ఉండాలి. వ్యక్తుల వాస్తవ జీవితాలు, సమాజ సమష్టి జీవితం సంక్లిష్టమైనవి. అవి విసిరే సమస్యలు, సవాళ్లను క్రియాశీలంగా ఎదుర్కొనేందుకు అనుమతించకుండా, అందుకు దోహదం చేయకుండా ఒక లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంతో సహా ఏ విశ్వవిద్యాలయమైనా తన విద్యా బోధన విధ్యుక్త ధర్మాన్ని పరిపూర్తి చేయగలదా? సమాజ సమస్యల పరిష్కారానికి క్రియాశీల కృషిని పౌర ధర్మంగా గౌరవించాలి. ఇదే క్రియాశీలత అయితే లిబరల్ ఆర్ట్స్ విద్య, క్రియాశీలత మధ్య బొడ్డుతాడు సంబంధమున్నదని గుర్తించాలి, అంగీకరించాలి. ఒక విశ్వవిద్యాలయం ఏదో ఒక తరహా పక్షపాతాన్ని పెంపొందించాలని నేను చెప్పడం లేదు. పోటీ దృక్పథాలు, భావజాలాలకు సమ ప్రాధాన్యం లభించేలా చూడాలి. మహమూదాబాద్ లాంటి అధ్యాపకుల రాజకీయ విశ్వాసాలు చర్చనీయాంశాలుగా ఉన్నంతవరకు అవి విద్యకు ఆటంకం కాబోవు. పక్షపాత దృక్పథంతో సిద్ధాంతాలను విద్యార్థుల మనసుల్లోకి ఎక్కించడం, వాటిని సహజ వివేకంగా ఆమోదించడం సరికాదు, అటువంటి క్రియాశీలతకు నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరమున్నది. సంస్థాగత ప్రదేశాలలో ఏ తరహా, ఏ రీతి క్రియాశీలతను అనుమతించాలి, ప్రోత్సహించాలి అనే విషయమై విశ్వవిద్యాలయాలు స్పష్టమైన హద్దులు ఏర్పరచుకోవచ్చు. అయితే విమర్శనాత్మక ఆలోచనను, పౌర చర్య (సివిక్ యాక్షన్)ను వేరుపరచడం వల్ల లిబరల్ ఆర్ట్స్ విద్య పరమ లక్ష్యమే నిష్ఫలమవుతుంది. ప్రత్యామ్నాయ దృక్కోణాలను

# లద్దాఖ్‌కు కొత్త పాలనా నమూనా

జమ్మూ%-%కశ్మీర్‌లో భాగంగా ఉన్న లద్దాఖ్‌ను 2019లో కేంద్ర పాలిత ప్రాంతం (యూటీ)గా ఏర్పాటు చేశారు. హిమాలయాల చెంతన సున్నితమైన పర్యావరణ వ్యవస్థతో మనుగడ సాగిస్తున్న తమ ప్రాంతం శీఘ్ర అభివృద్ధికి నోచుకోగలదని లద్దాఖీలు ఆశించారు. రాజకీయవేత్తలు, పాలనాధికారులు, ఉపాధి, ఉద్యోగాలను ఆశిస్తున్న యువజనులు తమ ఆకాంక్షలు నెరవేరే శుభ తరుణం ఆసన్నమయిందని యూటీ ఆవిర్భావాన్ని స్వాగతించారు. అయితే గత ఆరు సంవత్సరాలుగా ఎవరి ఆకాంక్షలు, ఆశాభావాలు నెరవేరనేలేదు. ఆందోళనలు, నిరాహార దీక్షలు, న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాలు కొనసాగుతున్నాయి. జమ్మూ%-%కశ్మీర్‌లో భాగంగా ఉన్నప్పుడు రాష్ట్ర కేబినెట్‌లో కనీసం తమ ప్రతినిధి ఒకరు ఉండేవారని, ఇప్పుడు బయటి నుంచి వచ్చిన లెఫ్టినెంట్ గవర్నర్ చేతుల్లోనే సమస్త అధికారాలు కేంద్రీకృతమయ్యాయని లద్దాఖీలు వాపోతున్నారు. తమ న్యాయబద్ధమైన 'స్వయం పాలనాహక్కు'ను కోల్పోయామని ఆగ్రహిస్తున్నారు. లోక్‌సభలో తమకు రెండు సీట్లు కేటాయించాలని, లేహ్‌తో పాటు కార్గిల్‌కు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని లద్దాఖీలు డిమాండ్ చేస్తున్నారు. 1990ల్లోనే లద్దాఖ్‌ను యూటీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ లద్దాఖీలు పెద్ద ఎత్తున ఉద్యమించారు. హింసాత్మకంగా పరిణమించిన ఆ ఉద్యమాన్ని అదుపు చేసేందుకు జరిగిన పోలీసు కాల్పుల్లో పలువురు మరణించారు 2019లో యూటీ ప్రతిపత్తి లభించడంతో లద్దాఖ్‌కు ఢిల్లీ తరహాలో శాసనసభ ఉన్న యూటీగా చేయాలని లేదా భారత రాజ్యాంగంలోని 6వ షెడ్యూలులో చేర్చాలని లద్దాఖీలు డిమాండ్ చేస్తున్నారు. ఈ రెండు డిమాండ్లను రాజ్యాంగ నిబంధనలు, ప్రజాస్వామిక పాలనా పద్ధతుల ఆచరణ ప్రాతిపదికన నిశితంగా పరిశీలించవలసిన అవసరమున్నది. 1956లో భాషా ప్రయుక్తత సూత్ర ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు దేశ సమగ్రత, సమైక్యతను సంరక్షించుకునే లక్ష్యంతో సరిహద్దు ప్రాంతాలను కేంద్ర పాలిత ప్రాంతాలుగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కూడా జస్టిస్ ఫజల్ అలీ కమిషన్ పరిశీలనకు వచ్చింది. అయితే బాహ్య సరిహద్దులు స్థిరమైనవని, అంతర్గత సరిహద్దులు పార్లమెంటు ఆమోదంతో మార్పు పొందగలిగేవని రాజ్యాంగంలోని అధికరణ 3 నిర్దేశించినందున ఆ ప్రతిపాదనను పరిశీలనకు తీసుకోలేదు. పశ్చిమ బెంగాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1964) కేసులో ఆరుగురు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. 'రాష్ట్రాల సరిహద్దుల మార్పుకు వ్యతిరేకంగా రాజ్యాంగబద్ధమైన హామీ ఏమీ లేదని' విపులంగా వివరిస్తూ ఆ ధర్మాసనం తన తీర్పును ఇలా ముక్తాయించింది: 'రాష్ట్రాల సరిహద్దులు మార్చేందుకు లేదా ఒక రాష్ట్రం భౌగోళిక వైశాల్యాన్ని కుదించేందుకు కూడా పార్లమెంటుకు అధికారమున్నది'. కేంద్ర ప్రభుత్వం, జాతీయ రాజధాని ప్రాంత (ఢిల్లీ) ప్రభుత్వం మధ్య అధికారాల విభజన విషయాన్ని పరిశీలించిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మే 2023లో ఈ క్రింది అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది: 'ఇతర కేంద్ర పాలిత ప్రాంతాలను ఢిల్లీ నమూనా కేంద్ర పాలిత ప్రాంతంతో పోల్చడానికి వీలు లేదు. ఎన్‌సిటి (ఢిల్లీ) ఒకే ఒక్కటి. దాని తరహా కేంద్ర పాలిత ప్రాంతం మరొకటి లేదు. ఢిల్లీ నమూనాను మరే కేంద్ర పాలిత ప్రాంతం ఏర్పాటులో అనుసరించడానికి వీలులేదు'. లద్దాఖ్‌ను భారత రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూలులో చేర్చాలన్న డిమాండ్ విషయాన్ని చూద్దాం. సున్నితమైన హిమాలయ పర్వత పర్యావరణ వ్యవస్థ ఉన్న లద్దాఖ్‌లోని గిరిజనుల ప్రత్యేక జీవన సంస్కృతిని సంరక్షించేందుకు ఈ కేంద్ర పాలిత ప్రాంతాన్ని ఆరవ షెడ్యూలులో చేర్చాలన్న లద్దాఖీల డిమాండ్‌కు విస్తృత మద్దతు కూడా లభిస్తోంది. 'ఆరవ షెడ్యూలు' ప్రస్తావనకు వచ్చినప్పుడు ఈశాన్య భారత రాష్ట్రమైన మేఘాలయ తప్పక గుర్తుకు వస్తుంది. రాజధాని షిల్లాంగ్ మినహా మిగతా మేఘాలయ అంతా పూర్తిగా ఆరవ షెడ్యూలులో ఉన్న రాష్ట్రం. ఆరవ షెడ్యూలు రాష్ట్రంగా ఉండడమంటే ఏమిటి? మేఘాలయకు అదనపు అడ్వకేట్ జనరల్‌గా పనిచేసిన అనుభవంతో వాస్తవ పరిస్థితులను పేర్కొంటాను: మేఘాలయలో పంచాయత్‌లు గానీ, పురపాలక సంఘాలు గానీ లేవు. సంప్రదాయ గ్రామీణ పాలనా సంస్థలే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. తెగ పెద్దలే వాటిని అజమాయిషీ చేస్తుంటారు. ఈ కారణంగా రాజ్యాంగ 73, 74 సవరణల ప్రకారం స్థానిక స్వపరిపాలనా సంస్థలకు కేంద్రం నుంచి రావాల్సిన నిధులు మేఘాలయకు దక్కడం లేదు. కనుకనే ఆరవ షెడ్యూలును జస్టిస్ హిదయతుల్లా 'రాజ్యాంగంలో రాజ్యాంగం'గా అభివర్ణించారు. ఆరవ షెడ్యూలుకు ఒక ప్రత్యేక ప్రతిపత్తి ఉన్నదని ఆయన వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగంలోని అధికరణ 370 ప్రకారం జమ్మూ%-%కశ్మీర్‌కు సొంత రాజ్యాంగం ఉన్నది. ఆ రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న రాజ్యాంగ సభ ఆ ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించింది. అయితే అధికరణ 370 రద్దు జమ్మూ%-%కశ్మీర్ రాజ్యాంగం కింద కాకుండా రాష్ట్రపతి నోటిఫికేషన్ ద్వారా జరిగింది. ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ఆరవ షెడ్యూలు లద్దాఖ్ ప్రజల ప్రత్యేక అవసరాలను ఎలా తీర్చగలుగుతుది? మేఘాలయలో విఫలమైన ఆరవ షెడ్యూలు లద్దాఖ్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో సఫలమవుతుందా? 2019లో రాష్ట్ర ఏర్పాటుకు ఒక ప్రమాణాన్ని నిర్ధారించకపోవడం వల్లే లద్దాఖ్ ప్రతిపత్తి సమస్యాత్మకంగా పరిణమించింది. ఢిల్లీ తరహా యూటీగా ఏర్పాటు చేయడం లేదా ఆరవ షెడ్యూలులో చేర్చడం అనేవి లద్దాఖ్ సమస్యలను పరిష్కరించలేవు. లద్దాఖ్ ప్రత్యేక పరిస్థితులు, అవసరాలకు అనుగుణంగా ఒక కొత్త సమాఖ్య పాలనా నమూనాను అనుసరించవలసిన అవసరమున్నది. ఇందుకు కొత్త రాష్ట్రాల సృష్టి ప్రక్రియకు ఒక ప్రాతిపదిక సూత్రాన్ని రూపొందించవలసి ఉన్నది. భారత్ ఒక సమాఖ్య రాజ్యం. కనుక కొత్త రాష్ట్రాల ఏర్పాటు, ఏర్పాటైన తరువాత పాలన ఎలా ఉంటుందో




అంచనా వేసే ఫెడరల్ ఇండెక్స్ ఆఫ్ స్టేట్ ఫార్మేషన్ అండ్ రీ%-%ఆర్గనైజేషన్‌ను రూపొందించవల్సి ఉన్నది. ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు డిమాండ్లను పరిశీలించి రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించేందుకు ఒక శాశ్వత రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్‌ను ఏర్పాటు చేసే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిశీలించాలి. స్వపరిపాలనను, స్వయం నిర్ణయాధికారాన్ని కోరుకుంటున్న ప్రజల ఆకాంక్షలను కొట్టివేయకుండా పరిగణనలోకి తీసుకుని అర్థవంతమైన నిర్ణయాలు తీసుకునేందుకు ఆ కమిషన్ విధ్యుక్త ధర్మంగా ఉండాలి. భారత్ లాంటి బహుళ సంస్కృతీ సంపన్న సమాజంలో 'సమాఖ్య పద్ధతి అనేది వైవిధ్యంలో కలిసిమెలిసి జీవించేందుకు ఉద్దేశించిన ఒక ఉదాత్త పాలనా ప్రణాళిక' అన్న రాజనీతిశాస్త్రవేత్త జోహాన్నెస్ అల్తూసియస్ స్ఫూర్తిదాయక మాటలను మనం విస్మరించకూడదు.

# తుపాన్‌గా మారిన బీసీల ఐక్యత..

గత కొంతకాలంగా తెలంగాణలో జరుగుతున్న బీసీ అలజడి తుపాన్‌గా మారింది. ఈ తుపాన్ తెలంగాణ అంతటా ఆవరించి బహుజన కులాలలో చైతన్యానికి దారితీస్తుంది. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలన్ని తమ రాజకీయ వెనుకబాటుతనం గురించి ఆలోచిస్తున్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో తమ రాజకీయ వెనుకబాటుతనానికి కారకులు ఎవరు అని తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇది తెలంగాణలోని ప్రతి గ్రామంలో రాజకీయ చైతన్యానికి దారితీస్తుంది. బహుజన కులాలైన సబ్బండ కులాలు ఒక్కటై తమ రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తున్నారు.. ఈ కులాలన్నీ తెలంగాణ ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకొని కుల, మత, ప్రాంత విభేదాలని పక్కనపెట్టి తమ రాజకీయ హక్కులను పొందడం కోసం ఒకటవుతున్నారు.. రాబోయే రోజులలో ఈ ఉద్యమం మహా ప్రళయంగా మారి తెలంగాణ అంతట బహుజన రాజ్యాధికారానికి అడుగులు పడుతూ తమ రాజకీయ వెనుకబాటుతనానికి కారకులైన వారిని మింగేసే ప్రమాదం లేకపోలేదు. ఈ మహా ఉద్యమాన్ని బహు జనులలోని సబ్బండ వర్గాలు స్వాగతిస్తూ తమ అక్కున చేర్చుకుంటూ తమ జాతిని చైతన్యం చేసుకుంటూ తమ బహుజన రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం పనిచేస్తే తెలం గాణలో బహుజన రాజ్యాధికారం ఎంతో దూరం లేదు.

**జైల్లో బంధించిన ఆశ.. పాలస్తీనా నెల్సన్ మండేలా బర్ఘూటీ కథ**

**కొన్ని వర్గాల రాజకీయ కుయుక్తులు..**

అందరూ సమానమే అని చెబుతూ.. కొన్ని వర్గాల వారు కొన్ని దశాబ్దాలుగా రాజకీయ అధికారాన్ని అనుభవిస్తూ.. చట్టసభల్లోకి బహుజన వర్గాలను రాకుండా అడ్డుకుంటూ.. బహుజనుల అధికార వాటాని వారు అనుభవిస్తూ.. రాజకీయ కుయుక్తులతో కింది స్థాయి వర్గాల వారిని రాజ్యాధికారంలో భాగస్వామ్యం కాకుండా చేస్తూ.. రాజకీయ అధికారం వారి చెప్పు చేతుల్లో ఉండేలా చేసుకున్నారు. తమ అధికారం కోసం, తమ ఆధిపత్యం కోసం వారు చేసే సామ, దాన, భేద, దండోపాయాలు అన్ని ఇన్ని కావు. గత కొన్ని దశాబ్దాలుగా ఏ ఉద్యమం వచ్చినా ఆ ఉద్యమానికి నాయకత్వాన్ని వహించడం ఆ




ఉద్యమం ద్వారా వచ్చే రాజకీయ ఫలితాలను అనుభవించడం వారికి పరిపాటిగా మారింది. అంతేగాక ఏ ఉద్యమం అయితే తమ రాజకీయ అధికారాన్ని దూరం చేస్తుందో.. ఆ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం రాజకీయ గోకర్ణ గజకర్ణ టక్కుటమార విద్యలు ప్రయోగిస్తూ... అంతిమంగా ఆ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసి తమ రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకుంటారు. ఇలాంటి రాజకీయ కుయుక్తులు వారికి మాత్రమే సొంతం. ఇటువంటి రాజకీయ విచ్ఛిన్న శక్తుల నుండి ఈ ఉద్యమాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత బహుజనులపై ఎంతైనా ఉంది.

**సముద్రతీరంలో సాంకేతిక అద్భుతం..**

**మౌనంలో బహుజన మేధావి వర్గం..**

ఏ ఉద్యమం అయినా ప్రజాస్వామ్య పద్ధతిలో చట్టబద్ధంగా సరైన కార్యాచరణతో ముందుకు నడవాలంటే ఆ ఉద్యమానికి మేధావి వర్గం సలహాలు చాలా కీలకం. బీసీ అలజడి తెలంగాణ అంతట ఆవరించి గ్రామగ్రామాన సబ్బండ వర్గాలు చైతన్య మవుతూ.. రాజకీయ చైతన్యంతో తమకు రాజకీయాలలో భాగస్వామ్యం కావాలని ఉద్యమం వైపు అడుగులు వేస్తూ తరుణంలో బహుజన మేధావి వర్గం మౌనం వహిస్తే.. బహుజన రాజ్యాధికార ఉద్యమం ఆత్మ రక్షణలో పడే ప్రమాదం ఉంది. అందుకే మేధావి వర్గం ఒక అడుగు ముందుకు వేసి ఉద్యమానికి నాయకత్వం వహించడమే కాక ఉద్యమ కార్యాచరణ ప్రకటిం చాలని ఆ వర్గాలు కోరుకుంటున్నారు.. అలాగే కొన్ని వర్గాల రాజకీయ కుట్రలను పసిగడుతూ ఉద్యమం విచ్ఛిన్నం కాకుండా జాగ్రత్త పడుతూ ఉద్యమాన్ని అంతిమ తీరాలకు చేర్చాలని తెలంగాణలోని బహుజన వర్గాలు కోరుకుంటున్నారు..

# సముద్రతీరంలో సాంకేతిక అద్భుతం..

కృత్రిమ మేధస్సు (ఏఐ) ప్రపంచాన్ని చాలా వేగంగా మారుస్తోంది. మనిషిలా ఆలోచించి నేర్చుకోవడమే కాదు.. మనిషిలానే తర్కించడం, సామర్థ్యం పెంచుకోవడం వంటి ఎన్నో ప్రత్యేకతలు కలిగి ఉంది. అలుపు, విరామం అన్నది లేకుండా పనిచేసే ఈ సాంకేతిక పరిజ్ఞానం మనిషి సృష్టించిన మరో అద్భుతం. ఈ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చేయడంలో, వినియోగంలో భారతదేశం కూడా దూసుకెళుతోంది.

అంగన్ వాడీలను బలోపేతం చేయాలి

ప్రస్తుతం కృత్రిమ మేధస్సు వినియోగం అన్ని రంగాల్లోనూ తప్పనిసరి అవసరంగా మారిపోయింది. ఇప్పటికే దేశంలోని కీలక రంగాల్లో దాదాపు 48 శాతం పని కృత్రిమ మేధతోనే నిర్వహిస్తున్నారు. ఇది 55 శాతానికి పెరుగుతుందని అంచనా. చాలా రంగాలు 75 శాతం పైగా కార్యకలాపాలు ఏఐ సాయంతోనే నిర్వహిస్తున్నారని సమాచార సాంకేతిక నిపుణులు అంచనా వేస్తున్నారు. కృత్రిమ మేధస్సు వినియోగంలో ప్రస్తుతం భారతదేశం అభివృద్ధి చెందుతున్న దశలో ఉంది. అనేక రంగాలు ఇప్పుడిప్పుడే ఏఐ సామర్థ్యాన్ని వినియోగించుకునే మార్గాలను అన్వేషించడం ప్రారంభించాయి.

**కుక్కకు పట్టుచీర కట్టి భారీ లెవల్లో శ్రీమంతం..**

**అమ్మాయిలు కూడా ఈర్ష్యపడేలా ముస్తాబు! (వీడియో)**

**విశాఖకు ప్రపంచ స్థాయి గుర్తింపు..**

రోబోటిక్స్, మెషిన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ వంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ప్లాట్‌ఫారాలు రోజురోజుకూ వేగంగా అభి వృద్ధి చెందుతున్నాయి. పెరుగుతున్న వినియోగం.. అవగాహన ఓ పక్క ఆరోగ్య సంరక్షణ, విద్య, బ్యాంకింగ్, వ్యవసాయంతో సహా అనేక పరిశ్రమలలో ఏఐ ఉపయోగిస్తుంటే ప్రపంచం నేడు నాలుగో పారిశ్రామిక విప్లవ దశలో ప్రవేశించింది. ఈ దశకు వెన్నుదన్నుగా నిలవడంలో కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషిస్తోంది. విశాఖ ఈ సాంకేతిక విజ్ఞాన వికాసానికి వేదికై కృత్రిమ మేధస్సుకు పట్టం కట్టే విశాఖపట్నం ఇప్పుడు ప్రపంచ యవనికపై ఓ ప్రముఖ పాత్ర పోషించనుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, ఈ సాంకేతిక విప్ల వానికి ప్రధాన కేంద్రంగా




ఎదగబోతోంది. గూగుల్ సంస్థ ఇక్కడ భారీ పెట్టుబడితో కృత్రిమ మేధస్సు కేంద్రాన్ని నిర్మించబోతుంది.

**అలర్ట్: ఫిబ్రవరి 1 నుంచి మనీ సంబంధిత మార్పులు ఇవే!**

**అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి..**

ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడితో దేశంలో ఇప్పటి వరకు వచ్చిన అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ప్రాజెక్ట్‌గా నిలబడనుంది. దీని ఫలితంగా రాష్ట్రానికి భారీ ఆర్థిక లాభాలు, సుమారు 1.88 లక్షల ఉద్యోగావకాశాలు కలుగనున్నాయి. విశాఖపట్నం కేవలం ఒక తీరప్రాంత నగరం మాత్రమే కాకుండా, గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్‌తో అనుసంధానమైన అంత ర్జాతీయ కృత్రిమ మేధస్సు, సాంకేతిక పరిజ్ఞానం కేంద్రంగా ఎదగబోతోంది. సముద్రగర్భ సబ్‌సీ కేబుల్స్ ద్వారా సింగపూర్, మలేసియా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో ఈ కేంద్రం నేరుగా సముద్ర గర్భం నుంచి అనుసంధానించ బడుతుంది. ఇది అంతర్జాతీయ డిజిటల్ మార్కెట్లో స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

పాదయాత్రలో అపశృతి.. స్పృహతప్పి పడిపోయిన %ఝతీఘఝ =ఛీఞఝ

నైపుణ్య వికాసానికి వేదిక..

ఈ కృత్రిమ మేధస్సు కేంద్రం ద్వారా విశాఖ, సమీప ప్రాంత యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేర్చుకునే, కొత్త నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే విస్తృత అవకాశాలు లభిస్తాయి. కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి రంగాల్లో నైపుణ్యాలు సాధించడం ద్వారా యువత ప్రపంచవ్యాప్తంగా సాంకే తిక రంగంలో పోటీ పడగలుగుతుంది. ప్రాంతీయ విద్యాసంస్థలతో భాగస్వామ్యం చేసి, వర్క్‌షాప్‌లు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఈ కేంద్రం నైపుణ్య అభివృద్ధికి దోహదపడుతుంది. చిన్న మధ్య తరహా ఐటీ సంస్థలు అదనంగా, స్థానిక అంకుర సంస్థలు కూడా కృత్రిమ మేధస్సు సేవలను ఉపయోగించి తమ వ్యాపారాలను విస్తరించుకోవచ్చు.

ఏపీ భవిష్యత్తు మార్గం..

కృత్రిమ మేధస్సు కేంద్రం ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాంకేతిక పరిజ్ఞాన రంగంలో ముందంజ వేసి, దేశ ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుంది. విశాఖపట్నం క్షేత్రంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణలో సృష్టించే ఉద్యోగాలు, నైపుణ్యాల అభివృద్ధి రాష్ట్ర యువతకు సుదీర్ఘ ప్రయోజనాలు కలిగిస్తాయి. సముద్ర తీర నగరం కావడంతో విశాఖ ప్రత్యేకతను సంతరించుకుంది. కేంద్ర రాష్ట్ర విధానాల వల్ల ఇప్పటికే ప్రముఖ దిగ్గజ సంస్థలు విశాఖను పెట్టుబడుల గమ్యస్థానంగా ఎంచుకున్నారు. పర్యావరణహిత ఆధారంగా రూపొం దిన ఈ కేంద్రం పర్యావరణ పరిరక్షణకు కూడా ముఖ్య భాగస్వామ్యం అవుతుంది. దేశం అంతటా డిజిటల్ వృద్ధిని ప్రేరేపించడంతోపాటు, విశాఖను ప్రపంచ కృత్రిమ మేధస్సు మ్యాప్‌లో కీలక కేంద్రంగా నిలబెట్టడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. మొత్తం మీద, విశాఖలో ఏర్పడనున్న ఈ కృత్రిమ మేధస్సు కేంద్రం రాష్ట్ర యువతకు నైపుణ్య వికాసానికి వేదికగా నిలవడం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తును కొత్త తీరాలకు తీసుకెళ్తుంది.

# టీసీఎస్ లాభం 12,380 కోట్లు

దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ అంచనాలకుమించి రాణించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.12,380 కోట్ల నికర లాభం ఆర్జించింది. క్రితం ఏడాది ఇదే సమయంలో నమోదైన రూ.11,058 కోట్ల లాభంతో పోలిస్తే 11.95 శాతం ఎగబాకింది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 5.6 శాతం ఎగబాకి రూ. 60,583 కోట్ల నుంచి రూ.63,973 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. సెప్టెంబర్ త్రైమాసికంలో నమోదైన రూ.64,259 కోట్లతో పోలిస్తే భారీగా తగ్గింది. గత త్రైమాసికంలో కొత్తగా 10.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు వచ్చాయని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివాసన్ తెలిపారు.

సంస్థకు భారత్ నుంచి సమకూరిన ఆదాయంలో 70 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం ఆదాయంలో ఈ వాటా 9 శాతంగా ఉన్నది.

గత త్రైమాసికంలో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల నుంచి 3.2 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు లభించాయి.

గత మూడు నెలల్లో సంస్థ నుంచి 5 వేల మంది సిబ్బంది వెళ్లిపోయారు. దీంతో మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలుగా ఉన్నారు.

ఉద్యోగుల వలసలు 13 శాతంగా నమోదయ్యాయి.

ఈ ఏడాది కొత్తగా క్యాంపస్‌ల నుంచి 40 వేల మందిని నియమించుకోనున్న సంస్థ..వచ్చే ఏడాది దీనికంటే అధికంగా రిక్రూట్ చేసుకోనున్నది.

ప్రస్తుత సంవత్సరానికిగాను ప్రతిషేరుకు రూ.66 ప్రత్యేక డివిడెండ్‌ను కలుపుకొని మొత్తంగా రూ.76 డివిడెండ్‌ను చెల్లించనున్నది.

## నష్టాల్లోనే దేశీయ స్టాక్ మార్కెట్లు

# 528 పాయింట్లు పతనమైన సెన్సెక్స్



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో మిశ్రమ ఫలితాలతో పాటు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, కార్పొరేట్ కంపెనీలు త్రైమాసిక ఫలితాల ప్రకటనల నేపథ్యంలో మార్కెట్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 78,206.21 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత కొద్దిసేపటిక సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 78,206.21 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. ఒక దశలో 77,542.92 పాయింట్ల కనిష్ఠానికి పతనమైంది. చివరకు స్వల్పంగా కోలుకుంది. ట్రేడింగ్ ముగిసే సమయానికి 528.28 పాయింట్లు పతనమై.. 77,620.21 వద్ద ముగిసింది. నిఫ్టీ 162.45 పాయింట్లు తగ్గి 23,526.50 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో దాదాపు 1,175 లాభపడగా.. మరో 2,610 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, ఓఎన్‌జీసీ, టాటా స్టీల్, కోల్ ఇండియా, బీపీసీఎల్ నష్టపోయాయి. హెచ్‌యూఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, బజాజ్ ఆటో లాభపడ్డాయి. ఎఫ్ఎంసీజీ మినహా మిగతా అన్ని సూచీలు.. ఐటీ, మెటల్, గ్యాస్, పీఎస్‌యూ బ్యాంక్, పవర్, రియాల్టీ ఒకటి నుంచి రెండుశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతం వరకు తగ్గుముఖం పట్టాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.86 వద్ద ఉన్నది.

## వారాంతంలో కూడా భారీ నష్టాలు

# ఆల్‌టైం కనిష్టానికి రూపాయి



దేశీయ స్టాక్ మార్కెట్లు వారాంతంలో (జనవరి 10న) భారీ నష్టాలతో ముగిశాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 241 పాయింట్లు పడిపోయి 77,378.62 వద్దకు చేరుకోగా, నిఫ్టీ 95 పాయింట్లు తగ్గిపోయి 23,431కు చేరింది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 769 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1160 పాయింట్లు పతనమయ్యాయి. దీంతో మదుపర్లు ఒక్కరోజులోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు. మధ్యాహ్నం 3 గంటలకు 779 షేర్లు పురోగమించగా, 3,173 షేర్లు క్షీణించాయి. 93 షేర్లు మారలేదు.

### కరెన్సీ బలహీనత

ఈ క్రమంలోనే 52 వారాల గరిష్టాన్ని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 99 కాగా, 52 వారాల కనిష్ట స్థాయిని నమోదు చేసిన స్టాక్‌ల సంఖ్య 255గా ఉంది. అప్పర్ సర్క్యూట్‌లో మొత్తం 166 షేర్లు, లోయర్ సర్క్యూట్‌లో 366 షేర్లు ట్రేడయ్యాయి. వ్యవసాయేతర పేరోల్స్ నివేదిక నేపథ్యంలో డాలర్ పుంజుకుంది. దీంతో ప్రాంతీయ కరెన్సీ బలహీనత పెరిగింది. ఈ నేపథ్యంలో డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 85.9400కి చేరుకుంది.

### టాప్ 5 లాసింగ్ స్టాక్స్

ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 3 గంటలకు టాప్ గెయినర్లుగా, టెక్ మహీంద్రా, టెక్నాలజీస్, విప్రో, ఇన్ఫోసిస్ ఉండగా, టాప్ లూజర్స్ స్టాక్స్‌లలో శ్రీరామ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఉన్నాయి. దీంతో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2.08 శాతం తగ్గి 54,585.75 వద్ద ముగిసింది. మరోవైపు, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.61 శాతం నష్టాలతో 17,645.55 వద్ద ముగిసింది.

### ఇక రంగాల వారీగా చూస్తే..

రంగాల వారీగా నిఫ్టీ ఐటీ లాభాలలో అగ్రగామిగా 3.44 శాతం పెరిగింది. మీడియా (3.59 శాతం తగ్గింది), రియాల్టీ (2.77 శాతం తగ్గింది), బ్యాంక్ (2.72 శాతం తగ్గింది). హెల్త్‌కేర్ (2.21 శాతం) తగ్గింది. టెక్ స్టాక్‌లు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, బేరిష్ సెంటిమెంట్‌ను ప్రతిబింబిస్తూ మెటల్స్, ఫైనాన్షియల్స్ ఒత్తిడిలోకి వెళ్లాయి.

### ప్పందాలు..

గుజరాత్ ఫ్లోరోకెమికల్స్ లిమిటెడ్ కంపెనీ అనుబంధ సంస్థ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ద్వారా విదేశీ అనుబంధ సంస్థను విలీనం చేయడం గురించి ఎక్స్ఛేంజీకి తెలియజేసింది. డిష్‌మాన్ కార్బోజెన్ ఎమెసిస్ లిమిటెడ్ తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థగా ప్రకటించింది. బెంగళూరులో రూ. 700 కోట్ల భూ సేకరణ తర్వాత పురవంకర షేర్లు 2.22% పడిపోయాయి. పురవంకర షేర్లు 2.22% తగ్గి రూ. 362.70 వద్ద ట్రేడయ్యాయి. రూ. 700 కోట్ల ఆదాయంతో గృహనిర్మాణ ప్రాజెక్టును నిర్మించేందుకు కంపెనీ బెంగళూరులో 3.63 ఎకరాల భూమిని సేకరించింది.

# దేశ నిర్మాణమే మా ప్రధాన లక్ష్యం

# చైర్మన్ వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన ఎల్ అండ్ టీ సంస్థ

ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారి తీస్తున్నాయి. ముఖ్యంగా 'ఎప్పుడూ ఇంట్లోనే ఉంటూ ఏం చేస్తారు..? ఎంతసేపని భార్య ముఖం తదేకంగా చూడగలరు? ' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలపై నెట్టింట తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. పలువురు సెలబ్రిటీలు సైతం ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎల్ అండ్ టీ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కంపెనీ స్పష్టతనిచ్చింది. దేశ నిర్మాణమే తమ సంస్థ ప్రధాన లక్ష్యం అని పేర్కొంది. గత ఎనిమిది దశాబ్దాలకు పైగా భారతదేశ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, సాంకేతిక సామర్థ్యాలను ఎల్ అండ్ టీ మెరుగుపరిచిందని వివరించింది. అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే క్రమంలో అసాధారణ ఫలితాలు సాధించాలంటే అసాధారణమైన కృషి అవసరమని పేర్కొంది. ఈ విస్తృత లక్ష్యాన్నే చైర్మన్ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తాయని వివరణ ఇచ్చింది.

### వారానికి 90 గంటలు పని చేయాలన్న ఎల్‌అండ్‌టీ

### చైర్మన్



ఉద్యోగులు వారానికి 90 గంటల పాటు పని చేయాలని, ఆదివారాలు సైతం కార్యాలయాలకు వెళ్లాలని ఎల్‌అండ్‌టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఎల్‌అండ్‌టీ ఉద్యోగులతో ఇటీవల ఆన్‌లైన్‌లో సుబ్రహ్మణ్యన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంస్థలో వారానికి ఆరు రోజుల పని విధానాన్ని అమలు చేయడాన్ని ఓ ఉద్యోగి ప్రశ్నించారు. దీనికి సమాధానంగా.. 'ఆదివారాలు కూడా మీతో పని చేయించలేకపోతున్నందుకు నేను బాధపడుతున్నాను. మీతో ఆదివారాలు సైతం పని చేయిస్తే చాలా సంతోషపడతాను. ఎందుకంటే, నేను ఆదివారాలు కూడా పని చేస్తున్నాను. ఎంత సేపు ఇంట్లో కూర్చుంటావు? ఎంతసేపు నీ భార్యను అలా తదేకంగా చూస్తూ ఉండగలవు? ఆఫీసుకు వెళ్లి పని చేయడం ప్రారంభించు' అని ఆయన వ్యాఖ్యానించారు. అంతటితో ఆగని సుబ్రహ్మణ్యన్.. వారానికి 90 గంటలు పని చేయాలని సైతం ఆయన సెలవిచ్చారు. తాను ఒక చైనా వ్యక్తితో మాట్లాడానని, చైనా కార్మికులు వారానికి 90 గంటలు పని చేస్తారని, అమెరికన్లు 50 గంటలే పని చేస్తారు కాబట్టి కొన్ని రోజుల్లో అమెరికాను చైనా దాటేస్తుందని ఆ వ్యక్తి చెప్పినట్టు సుబ్రహ్మణ్యన్ చెప్పుకొచ్చారు. 'మీరు కూడా ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండాలంటే వారానికి 90 గంటలు పని చేయాల్సిందే. ముందుకొచ్చి పని చేయండి' అని ఆయన పిలుపునిచ్చారు. ఆయనపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఉద్యోగుల వ్యక్తిగత జీవితాలను చిన్నచూపు చూసేలా ఆయన మాట్లాడుతున్నారని విమర్శిస్తున్నారు.

# స్మాల్-మిడ్ క్యాప్‌దే హవా



### స్టాక్ మార్కెట్లలో మ్యూచువల్ ఫండ్ స్కీముల జోరు
### డిసెంబర్‌లో 14 శాతం ఎగిసిన పెట్టుబడులు

మ్యూచువల్ ఫండ్స్ ఈక్విటీ స్కీముల్లోకి వచ్చే పెట్టుబడులు గత నెలలో 14 శాతానికిపైగా పెరిగాయి. డిసెంబర్‌లో రూ. 41,156 కోట్లకు చేరాయి. నిజానికి దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం విశేషం. కాగా, చిన్న, మధ్యతరహా మ్యూచువల్ ఫండ్స్ స్కీములు మదుపరులను ఆకట్టుకుంటూనే ఉన్నాయి. దీంతో గత నెల రికార్డు స్థాయికి పెట్టుబడులు వెళ్లాయని భారతీయ మ్యూచువల్ ఫండ్స్ సంఘం (యాంఫీ) తాజాగా తెలియజేసింది.

### సిప్‌లు ఆకర్షణీయం

సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్లు (సిప్) మదుపరులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నవంబర్‌తో చూస్తే డిసెంబర్‌లో సిప్‌ల్లోకి పెట్టుబడులు రూ.25,320 కోట్ల నుంచి రూ.26,459 కోట్లకు పెరిగాయి. దీంతో సిప్ నిర్వహణలోని మొత్తం ఆస్తులు రూ.13.63 లక్షల కోట్లకు చేరాయి. మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న ఆస్తుల్లో ఇది దాదాపు ఐదో వంతుకు సమానం. గత ఏడాది డిసెంబర్ 31నాటికి మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని ఆస్తులు రూ.66.93 లక్షల కోట్లుగా ఉన్నాయి. అయితే నవంబర్ 30న ఇవి రూ.68.08 లక్షల కోట్లుగా ఉన్నాయి. కాగా, స్టాక్ మార్కెట్లు దిద్దుబాటు దిశగా వెళ్లడంతో డెట్ స్కీముల నుంచి రూ.1.27 లక్షల కోట్ల పెట్టుబడులను మదుపరులు వెనక్కి తీసుకున్నారని, దానివల్లే ఈ తగ్గుదల అని యాంఫీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని తెలిపారు.

### ముమ్ముందు అనిశ్చిత పరిస్థితులే..

సమీప భవిష్యత్తులో దేశీయ స్టాక్ మార్కెట్లలో అనిశ్చిత పరిస్థితుల్నే చూస్తామని యాంఫీ సీఈవో వెంకట్ చలసాని చెప్తున్నారు. అమెరికాలో అధ్యక్షుడిగా ట్రంప్ వస్తుండటం.. మార్కెట్లను ఎక్కువగా ప్రభావితం చేయవచ్చని అంటున్నారు. ప్రతీకార సుంకాలు ప్రభావం చూపవచ్చన్న అంచనాలున్నాయి. అయితే దేశీయ మదుపరులు స్టాక్స్‌లో పెట్టుబడులపట్ల ఆసక్తితోనే ఉంటారన్న అభిప్రాయాన్ని చలసాని వ్యక్తం చేశారు. సిప్ పెట్టుబడులు.. స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్టర్లకున్న ఉన్న విశ్వాసాన్ని ప్రదర్శిస్తున్నాయన్నారు.

### 33 న్యూ ఫండ్ ఆఫర్స్

అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు డిసెంబర్‌లో మొత్తం 33 కొత్త ఫండ్లను ఆఫర్ చేశాయి. వీటి ద్వారా రూ.13,643 కోట్లకుపైగా నిధులను సమీకరించాయి. అంతకుముందు నెల నవంబర్‌లో 18 స్కీములు పరిచయమవగా, రూ.4,000 కోట్ల నిధుల సమీకరణే జరిగినట్టు యాంఫీ తాజాగా ప్రకటించింది. ఇదిలావుంటే థీమ్యాటిక్ కేటగిరీ డిసెంబర్‌లో రూ.15,331 కోట్ల పెట్టుబడుల్ని అందుకున్నది. నవంబర్‌లో ఇది రూ.7,658 కోట్లే. ఇక మిడ్‌క్యాప్ కేటగిరీలోకి రూ.5,093 కోట్లు, స్మాల్‌క్యాప్ రూ.4,667 కోట్లను పొందాయి. బడా స్కీముల్లోకి రూ.2,010 కోట్లు వచ్చాయి. గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌ల్లోకి రూ.640 కోట్ల పెట్టుబడులు వచ్చాయని యాంఫీ సీఈవో చలసాని చెప్పారు.

# మార్కెట్లకు బ్లూ-చిప్ దెబ్బ

**అమ్మకాల ఒత్తిడిలో బడా షేర్లు సెన్సెక్స్ 528, నిఫ్టీ 162 పాయింట్లు డౌన్**

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలకు లోనయ్యాయి. మార్కెట్ హెవీ వెయిట్ షేర్లైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మూడో త్రైమాసికానికి (అక్టోబర్-డిసెంబర్)గాను ప్రకటించే ఆర్థిక ఫలితాలు ఎలా? ఉంటాయోనన్న భయాందోళనలు మదుపరులను వెంటాడాయి. అలాగే తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. పేలవమైన చైనా రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలు, అమెరికా బాండ్లలో అమ్మకాల ఒత్తిడి కూడా నష్టపర్చాయి. ఈ క్రమంలోనే అంతా పెట్టుబడుల ఉపసంహరణకు తెగబడ్డారు. దీంతో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 528.28 పాయింట్లు లేదా 0.68 శాతం పడిపోయి 78వేల మార్కుకు దిగువన 77,620.21 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలో 605.57 పాయింట్లు క్షీణించడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 162.45 పాయింట్లు లేదా 0.69 శాతం దిగజారి 23,526.50 వద్ద ముగిసింది.

### సెన్సెక్స్ 30 షేర్లలో..

టాటా స్టీల్, జొమాటో, ఎల్‌అండ్‌టీ, టాటా మోటర్స్, అదానీ పోర్ట్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు ప్రధానంగా సెన్సెక్స్‌లో నష్టాలను చవిచూశాయి. దేశీయ ఐటీ రంగ దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అక్టోబర్-డిసెంబర్‌కుగాను 11.95 శాతం వృద్ధితో రూ.12,380 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. అయితే మార్కెట్ ముగిశాక ఈ ఆర్థిక ఫలితాలు వెలువడ్డాయి. దీంతో ఆ షేర్‌పై ఈ ప్రభావం లేకుండాపోయింది. ఇక నెస్లే, హిందుస్థాన్ యునీలివర్, ఎంఅండ్ఎం, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు పుంజుకున్నాయి.

### రంగాలవారీగా..

రియల్టీ 2.90 శాతం, చమురు-గ్యాస్ 2.19 శాతం, ఎనర్జీ 1.83 శాతం, పవర్ 1.68 శాతం, క్యాపిటల్ గూడ్స్ 1.54 శాతం, బీఎస్ఈ ఫోకస్డ్ ఐటీ 1.14 శాతం చొప్పున నష్టపోయాయి. బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.17 శాతం, మిడ్‌క్యాప్ 0.96 శాతం మేరకు పడిపోయాయి. కాగా, ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. ఐరోపా మార్కెట్లూ మిశ్రమంగా ట్రేడ్ అవుతున్నాయి.



# ఇండియాఏఐతో మైక్రోసాఫ్ట్ జట్టు



### 2026 నాటికి 5 లక్షల మందికి 'ఏఐ'లో శిక్షణ మైక్రోసాఫ్ట్ ఇండియా ప్రెసిడెంట్ చందోక్ వెల్లడి

కేంద్ర ప్రభుత్వానికి చెందిన కృత్రిమ మేధ (ఏఐ) ప్రాజెక్ట్ 'ఇండియాఏఐ'తో అమెరికన్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ చేతులు కలిపింది. ఈ భాగస్వామ్యంలో దేశంలోని విద్యార్థులు, టీచర్లు, డెవలపర్లు, ప్ర?భుత్వ అధికారులు, మహిళా పారిశ్రామికవేత్తలు సహా మొత్తం 5 లక్షల మందికి ఏఐలో శిక్షణ ఇవ్వనున్నట్లు మైక్రోసాఫ్ట్ ఇండియా, దక్షిణాసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ వెల్లడించారు. "భారత్‌లో 20 లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు గత ఏడాదే ప్రకటించాం. ఇప్పటికే 24 లక్షల మందికి శిక్షణ అందించాం. వచ్చే ఐదేళ్లలో కోటి మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తాజాగా ప్రకటించడం జరిగింది. ఇందుకోసం ఇండియాఏఐ మిషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకు న్నాం. ఈ ఒప్పందంలో భాగంగా 5 లక్షల మందికి శిక్షణ అందిస్తాం" అని చందోక్ పేర్కొన్నారు. తాజా ఒప్పందంలో భాగంగా మైక్రోసాఫ్ట్ 10 రాష్ట్రాలోని 20 నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్ఎసటీఐ), ఎన్ఐఈఎల్ఐటీ సెంటర్లలో ఏఐ ప్రొడక్టివిటీ ల్యాబ్స్‌ను మైక్రోసాఫ్ట్ ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రాల ద్వారా 20,000 మంది టీచర్లకు ఏఐ ఫండమెంటల్స్ శిక్షణ ఇవ్వడంతోపాటు 200 ఐటీఐల్లో 1,00,000 మంది విద్యార్థులకు ఫౌండేషన్ ఏఐ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు కంపెనీ వెల్లడించింది. అలాగే, 'ఏఐ క్యాటలిస్ట్స్' పేరుతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు చందోక్ వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా గ్రామాల్లో ఏఐ ఆవిష్కరణలను ప్రోత్సహించడంతోపాటు లక్ష మంది ఏఐ డెవలపర్లకు మద్దతివ్వనున్నారు. సమాజానికి పనికివచ్చే పరిష్కారాల అభివృద్ధిని ప్రోత్సహించనున్నారు.

### సరికొత్త ఆవిష్కరణల కోసంకృషి చేయాలి: నాదెళ్ల

కృత్రిమ మేధలో సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ కృషి చేయాలని, సొంత ఫౌండేషనల్ మోడల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని మైక్రోసాఫ్ట్ సారథి సత్య నాదెళ్ల అన్నారు. కానీ, ఇందుకు పెట్టుబడుల లేమి ప్రధాన అవరోధమని, ఒక్క పురోగతి మొత్తం స్థితిగతులను మార్చగలదన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా ఏఐ టూర్ రెండో రోజు (బుధవారం) నాదెళ్ల ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ భాషలు, ఏఐ ద్వారా పారిశ్రామిక పరివర్తనం అంశాల్లో భారత్ గొప్పగా కృషి చేయాలన్నారు. ప్రస్తుతం భారత్ గూగుల్, ఓపెన్ ఏఐ తదితర సంస్థలు అభివృద్ధి చేసిన ఏఐ ఇంజన్లు లేదా ఫౌండేషనల్ మోడల్స్‌ను ఉపయోగించుకుంటోంది.

# పాము కరిస్తే ఏం చేయాలి, అన్ని పాములు విషపూరితమైనవేనా, అసలు పాములు లేకపోతే ఏమవుతుంది ?

భారత్‌లో సుమారు 50 వేల మంది పాముకాటు వల్ల చనిపోతున్నారు.



పాము. ఈ పేరు వింటే చాలామంది భయపడతారు. కనిపిస్తే చంపడానికి ప్రయత్నిస్తారు. కానీ నిజంగా అన్ని పాములు హానికరమైనవేనా? ఈ ప్రపంచంలో పాములు లేకపోతే ఏమవుతుంది?కొన్ని విషపూరిత పాముల వల్ల మనుషులకు హానికలిగే అవకాశం ఉంది. కానీ పాముల వల్ల మన పర్యావరణానికి అనేక రకాలుగా మేలు జరుగుతుందనే విషయాన్ని అర్థం చేసుకోలేకపోతున్నారు. అందుకే జనావాసాల్లోకి పాము వచ్చిందంటే వెంటనే చంపేస్తుంటారు.నిజానికి పట్టణీకరణ పెరుగుతుండటంలో పాముల ఆవాసాలన్నీ ధ్వంసమైపోతున్నాయి. దీంతో వాటికి మనం పరోక్షంగా శత్రువులమవుతున్నాం.'పాముకు మనిషే మొదటి శత్రువు' అని 1960వ దశకంలో తమిళనాడు, కేరళలో పాములపై విస్తృతంగా పరిశోధనలు చేసి 'నమ్ నాతు పంపుగల్' అనే పుస్తకం రాసిన ప్రొఫెసర్ ఎం.వీ. రాజేంద్రన్ వ్యాఖ్యానించారు.జీవవైవిధ్య పరిరక్షణకు పాములు ఎంతటి ప్రయోజనకారులో ప్రజలకు అవగాహన కలిగించేందుకు ఏటా జులై 16న ప్రపంచ పాముల దినోత్సవాన్ని జరుపుకుంటారు.

**పాములు పగబడతాయా? పాము కాటేసే ముందు హెచ్చరిస్తుందా... అలాంటప్పుడు ఏం చేయాలి?**

విషాన్ని శుద్ధి చేసే గుళికలు

పొలాల్లో ఎలుకలను తినడం ద్వారా పాములు సమతుల్య పర్యావరణ వ్యవస్థకు సాయపడుతున్నాయి.

**పాములు లేకుంటే ఏం జరుగుతుంది?**

ఆహార గొలుసులో పాములు ఎంతో ముఖ్యమైనవి. ప్రత్యేకించి పాములు అనేక ప్రాణులను తింటాయి. ఇతర జంతువులను నియంత్రణలో ఉంచుతాయి.ఆహార గొలుసులో ప్రతిప్రాణికి తనదైన పాత్ర ఉంది. కానీ పాముల పాత్ర ప్రత్యేకమైనది. అవి మాంసాహార జీవులు. అనేక జీవులను తింటాయి. దీనివల్ల పర్యావరణం సమతుల్యంగా ఉంటుంది. అలాగే పాములు పూర్తి ప్రొటీన్ జీవులు కావడం వల్ల అవి ఇతర జంతువులకు ఆహారంగా మారతాయి. వేటకు గురయ్యే జీవిగానూ, వేటాడే జీవిగానూ పాము ఆహార గొలుసులో కీలకపాత్ర పోషిస్తోంది."ఆహార గొలుసులో ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి వెళ్ళే జీవులలో పాములు ముఖ్యమైనవి. ఈ గొలుసు నుంచి పాములు తప్పుకుంటే, ఇతర జీవుల ఆహార పంపిణీ గొలుసులో ఖాళీ ఏర్పడి, అది మరికొన్ని ఇతర జీవుల ఆహార లభ్యతపై ప్రభావం చూపుతుంది" అని డాక్టర్ ఏ. తనికైవేల్ వివరించారు.

**వ్యవసాయ భూములలో పాము 'కీటక నాశని' గానూ పనిచేస్తుంది.**

పాములు పర్యావరణ అనుకూల వ్యవసాయ భూములలో సహజమైన ముఖ్యమైన భాగమని, ఎలుకలను నియంత్రించడానికి పర్యావరణ వ్యవస్థ సమతుల్యతకు అవి సహాయ పడతాయని తనికైవేల్ తెలిపారు.భారత్‌లో 351 రకాల పాము జాతులను గుర్తించినట్టు తెలిపారు. వాటిల్లో 141 తమిళనాడు ప్రాంతంలోనే కనుగొన్నారని, భారత్‌లోని పాముల్లో 62 జాతులు విషపూరితమైనవని చెప్పారు.డ్రగ్స్ పార్టీల్లో పాముల విషంతో ఏం చేస్తారు? అక్కడకు పాము పిల్లలను ఎందుకు తీసుకెళ్తారు?

**పాములూ తేళ్లతో స్నేహం.. అదే అత్యుత్తమ ఉద్యోగం!**

**ఆమె పులితో పోరాడింది.. సెల్ఫీ తీసుకుంది!**

**భారత్‌లో 2030 నాటికి పాముకాటు మరణాలను సగానికి తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది**

**ఏటా 54 లక్షల మందికి పాముకాటు**



ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 54 లక్షల మంది మంది పాము కాటుకు గురవుతుంటే, అందులో విషపూరితమైన పాము కాటుకు 18 లక్షల నుంచి 27 లక్షల మంది గురవుతున్న కేసులు నమోదవుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది.పాముకాటు వల్ల ఏటా 81 వేల మంది నుంచి 137 వేల 880 మంది మరణిస్తున్నారని, పాముకాటు వల్ల మూడు రెట్లు ఎక్కువ అంగవైకల్యాలు, ఇతర శాశ్వత వైకల్యాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది.విషపూరిత పాము కాటు వల్ల పక్షవాతం వచ్చి శ్వాస తీసుకోవడం కష్టమవడం, ప్రాణాంతక రక్తస్రావం, కోలుకోలేని మూత్రపిండాల వైఫల్యం, శాశ్వత వైకల్యానికి కారణమయ్యే కణజాల నష్టం ఏర్పడుతుంది. పాముకాటుకు గురయ్యేవారిలో ఎక్కువగా వ్యవసాయ కూలీలు, పిల్లలు ఉన్నారు. పిల్లలు తరచుగా పెద్దల కంటే తీవ్రమైన ప్రభావానికి గురవుతారని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది.ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలలో పాము కాట్లు ఎక్కువని డబ్ల్యూహెచ్‌వో చెప్పింది.ఆసియాలో ఏటా 20 లక్షల మంది పాము కాటుకు గురవుతున్నారు. ఆఫ్రికాలో ఏటా 4,35,000 నుంచి 5,80,000 మంది పాము కాటుకు చికిత్స పొందుతున్నారు.అల్పాదాయ, మధ్య ఆదాయ దేశాల్లోని పేద గ్రామీణ ప్రాంతాల్లో పాముకాటు కారణంగా మహిళలు, పిల్లలు, రైతులపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఆరోగ్య వ్యవస్థలు బలహీనంగా, వైద్య వనరులు తక్కువగా ఉన్న దేశాల్లో ప్రభావం ఎక్కువగా ఉందని డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది.

**పాము ఇంట్లో దూరితే ఏం చేయాలి?**

**సంభోగం తరువాత ఆడ అనకొండ మగపామును ఎందుకు చంపుతుంది?**

**పాము కాటేశాక ఏమవుతుంది? శాస్త్రవేత్త స్వీయ మరణగాథ**

**ప్రపంచవ్యాప్తంగా ఏటా 54 లక్షలమంది మంది పాము కాటుకు గురవుతున్నారు.**

**భారత్‌లో ఏటా 50 వేల మంది మృతి**

భారత్‌లో ఏటా 30 నుంచి 40 లక్షల పాము కాటు కేసులు నమోదవుతుండగా, సుమారు 50,000 మరణాలు సంభవిస్తున్నాయని, ఇది ప్రపంచవ్యాప్తంగా మొత్తం పాము కాటు మరణాలలో సగమని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంరక్షణ మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది.చాలా దేశాలలో పాము కాటు బాధితులలో కొద్ది శాతం మంది మాత్రమే క్లినిక్‌లకు, ఆసుపత్రులకు వస్తున్నారని పేర్కొంది.భారత్‌లో 'వన్ హెల్త్' విధానం ద్వారా 2030 నాటికి పాముకాటు మరణాలను సగానికి తగ్గించాలనే లక్ష్యంతో కేంద్ర ఆరోగ్య శాఖ జాతీయ కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించింది.ఈమేరకు స్నేక్ బైట్ హెల్ప్‌లైన్ నంబర్ 15400 ఐదు రాష్ట్రాల్లో (పుదుచ్చేరి, మధ్యప్రదేశ్, అస్సాం, ఆంధ్రప్రదేశ్, దిల్లీ) ప్రయోగాత్మకంగా ప్రారంభించింది.ఒకరకం పాముల్లో కోరలు పటిష్టంగా ఉండి నాడీ మండలం, శ్వాస వ్యవస్థలపై దుష్ప్రభావం చూపే న్యూరోటాక్సిక్ వీనమ్ (విషం) వదులుతాయి.

**విషపూరిత పాము కరిస్తే ఏమవుతుంది?**

**విషపూరిత పాములను రెండు రకాలుగా వర్గీకరించారు.**

ఒక రకం పాముల్లో కోరలు పటిష్టంగా ఉంటాయి. అవి నాడీ మండలం, శ్వాస వ్యవస్థలపై దుష్ప్రభావం చూపే న్యూరోటాక్సిక్ వీనమ్ (విషం) వదులుతాయి.ఇంకో జాతి పాముల్లో ముడుచుకునే కోరలు ఉంటాయి. ఈ పాములు తమ కోరలను తాము వేటాడేటపుడు, దాడి చేసేటపుడు ఉపయోగిస్తాయి. ఈ తరహా పాముల విషం.. మామూలుగా చర్మ కణజాలాన్ని ధ్వంసం చేసి, అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది.

**అత్యంత ప్రమాదకర విషసర్పాలు ఏవి?**

అత్యంత ప్రమాదకర విషమున్న పాములు ఏమిటి? మనుషులకు అతి పెద్ద ముప్పుగా ఉన్న పాములు ఏమిటి అనే తేడాలు గుర్తించటం ముఖ్యం.భూమి మీద సంచరించే పాములన్నిటిలోకీ.. ఆస్ట్రేలియాలో కనిపించే ఇన్‌లాండ్ తాయ్‌పాన్



పాము అత్యంత విషపూరితమైనది.ఈ పాము ఒక్క కాటుతో వంది మందిని చంపగలిగేంత విషపూరితమైనది అని చెప్తారు. అయితే.. ఈ జాతి పాము కాట్ల వల్ల మనుషులు చనిపోయిన దాఖలాలు ఇంతవరకూ లేవు. చాలా బిడియమైన ఈ పాములు మారుమూల ప్రాంతాల్లో ఏకాంతంలో జీవిస్తుండటంతో పాటు.. ఆస్ట్రేలియాలో యాంటీవీనమ్ విస్తృతంగా అందుబాటులో ఉండటం దీనికి కారణం.సముద్ర పాములు కూడా చాలా విషపూరితమైనవి. కానీ అవి మనుషులకు తారసపడటం చాలా అరుదు కాబట్టి.. మనుషులు ఈ పాము కాట్లకు గురవటం కూడా అత్యంత అరుదుగా ఉంటుంది.తక్కువ విషపూరితమైనవే అయినా.. బ్లాక్ మాంబా, కోస్టల్ తైపాన్ (ఆస్ట్రేలియా) పాముల నుంచి మనుషులకు ఎక్కువ ప్రమాదం ఉంది.ఈ రెండు పాములదీ ఒకే జాతి కుటుంబం. వీటి విషం.. ఇతర పాముల విషాలకన్నా వేగంగా ప్రభావం చూపుతుంది. అంటే.. ఈ పాములు కాటువేసినపుడు తక్షణమే చికిత్స అందించకపోతే అర గంటలోనే మరణం సంభవిస్తుంది.బ్లాక్ మాంబా అని పిలిచే పాము నిజానికి గోధుమ రంగు లేదా ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటుంది. అయితే ఆ పాము నోరు లోపలి రంగు నల్లగా ఉండటం వల్ల దానికి ఆ పేరు వచ్చింది.సహారాకు దక్షిణంగా ఉండే ఆఫ్రికా దేశాల్లో చాలా చోట్ల ఇది కనిపిస్తుంది.మూడు మీటర్ల పొడవు వరకూ పెరుగుతుంది.ఇక ఇన్‌లాండ్ తాయ్‌పాన్‌తో పోలిస్తే కోస్టల్ తాయ్‌పాన్ చాలా దుందుడు స్వభావం గలది.

**పాము, కప్ప వల్ల ప్రపంచానికి రూ.లక్షా 39 వేల కోట్ల నష్టం కలిగింది, ఎలాగంటే...**

**జ్వరాన్ని తగ్గించే పారాసిటమల్‌ను పాములను చంపడానికి ఎందుకు వాడుతున్నారు?**

**ఇవి ప్రపంచంలోనే అత్యంత హానికారకమైన నత్తలు: 'వీటిని తాకొద్దు, తినొద్దు' - అధికారుల హెచ్చరిక**

**పాముకాటు మరణాలు, భారత్‌లో మనుషుల మరణాలకు అత్యధికంగా కారణమయ్యే నాలుగు రకాల పాముల్లో పింజేరి ఒకటి.**

**ఏ పాముల వల్ల మరణాలు ఎక్కువ?**

పాము కాటు కేసులు, మరణాల సంఖ్యల విషయంలో చిన్నదిగా కనిపించే పింజర (సా-స్కేల్డ్ వైపర్) అత్యంత ప్రాణాంతకమైన వాటిలో ఒకటి.పశ్చిమ ఆఫ్రికా మొదలుకుని భారత ఉపఖండం వరకూ చాలా ప్రాంతాల్లో ఇది కనిపిస్తుంది. చీకట్లో ఎక్కువగా కాటు వేస్తుంటుంది.ప్రపంచంలో దాదాపు సగం పాము కాట్లు సంభవిస్తున్నట్లుగా భావించే భారతదేశంలో.. మనుషుల మరణాలకు అత్యధికంగా కారణమయ్యే నాలుగు రకాల పాముల్లో పింజేరి ఒకటి.

**ప్రమాదకరమైన నాలుగు పాముల్లో మిగతా మూడు ఇవీ..**

కట్ల పాము (ఇండియన్ క్రెయిట్): పగటిపూట మొహమాటంగా కనిపించే ఈ పాము.. రాత్రిపూట చాలా దూకుడుగా దాడి చేస్తుంది. ఇది 1.75 మీటర్ల (5 అడుగుల 9 అంగుళాల) వరకూ పొడవు ఉంటుంది.రక్త పింజర (రసెల్స్ వైపర్): ఇది మామూలుగా దూకుడు స్వభావమున్న పాము. ఇండియా, దక్షిణాసియా అంతటా విస్తరించి ఉంది. ఎలుకలను ఆహారంగా తీసుకుంటుంది. అందువల్ల గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మానవ ఆవాసాల వద్ద తరచుగా కనిపిస్తుంటుంది.నాగు పాము / తాచు పాము (ఇండియన్ కోబ్రా): నాగు పాము భారత ఉపఖండమంతటా కనిపిస్తుంది. ఆధునిక వైద్య సదుపాయాలు లేని ప్రాంతాల్లో విస్తరించి ఉంది. చీకట్లో ఇది ఎక్కువగా దాడి చేస్తుంది. అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది.

**పాము కాటు వేసిన చోట కట్టు కట్టకూడదు.**

**పాము కాటు వేసినపుడు ఏం చేయాలి?**

**ఎవరినైనా పాము కాటు వేసినపుడు ఈ చర్యలు తీసుకోవాలని బ్రిటన్ నేషనల్ హెల్త్ సర్వీస్ సూచిస్తోంది.**

**ప్రశాంతంగా ఉండి, తక్షణమే వైద్య చికిత్స పొందాలి.**

**శరీరంలో కాటు ప్రభావిత ప్రాంతాన్ని సాధ్యమైనంత మేరకు కదిలించకుండా ఉంచాలి. నగలు, వాచీల వంటి వాటిని తొలగించాలి.**

**దుస్తులను వదులు చేయాలి.. కానీ విప్పేయవద్దు.**

**పాము కాటు ప్రాంతం నుంచి విషయాన్ని నోటితో లాగివేయటం**

**పాము కాటు ప్రాంతాన్ని కోసివేసి విషాన్ని తొలగించటం లేదా రక్తస్రావం జరిగేలా చేయటం**

**పాము కాటు గాయానికి ఐస్, వేడి లేదా రసాయనాల వంటి పూతలు పూయటం**

**పాము కాటు వ్యక్తిని వదిలి వెళ్లటం**

కాటు వేసిన ప్రాంతం నుంచి రక్తప్రసరణను నిలిపివేస్తూ కట్టుకట్టటం వంటివి చేయరాదు. అలా చేయటం వల్ల విషం వ్యాపించకుండా ఆగదు. పైగా వాపు మరింత విషమించటానికి, ఆ అవయవం తొలగించాల్సిన పరిస్థితికి దారితీయవచ్చు. విషపూరితమైన పామును పట్టుకోవటానికి ప్రయత్నించకుండా ఉండటం కూడా ముఖ్యం. చనిపోయిన పాములతో కూడా చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.పామును చంపేసిన కొంతసేపటి వరకూ దాని నాడీ మండలం క్రియాశీలంగానే ఉండొచ్చు.. దానివల్ల విషపూరిత కాటు వేయవచ్చు.

# తేనెటీగలు అంతరించిపోతే మానవ జాతి ఏమవుతుందో తెలుసా?



"ప్రపంచంలో తేనెటీగలు అంతరించిపోతే, ఆ తర్వాత నాలుగేళ్లలో మానవ జాతి కూడా కనుమరుగవుతుంది", ఇది తేనెటీగల గురించి ఐన్‌స్టీన్ కోట్‌గా చెబుతుంటారు. ఐన్‌స్టీన్ ఇలా చెప్పినట్లు ఆధారాలు లేకపోయినప్పటికీ, తేనెటీగలు లేకపోతే ప్రపంచ ఆహారోత్పత్తికి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నది మాత్రం కాదనలేని వాస్తవం.ఆహార ఉత్పత్తి, పోషకాహారం పెంపుతో పాటు ఆకలితో పోరాడడంలో తేనెటీగల ప్రాధాన్యాన్ని గుర్తించి, 2018 నుంచి ఏటా మే 20వ తేదీని ప్రపంచ తేనెటీగల దినోత్సవంగా నిర్వహిస్తున్నారు.వాతావరణ మార్పులు, అడవుల నరికివేత, కొన్ని రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం, వాయు కాలుష్యం కారణంగా తేనెటీగల సంఖ్య తగ్గిపోతోందని ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ చెబుతోంది. మానవ కార్యకలాపాల వల్ల తేనెటీగల తరహాలోనే సీతాకోకచిలుకలు, గబ్బిలాలు, హమ్మింగ్‌బర్డ్ వంటి పరాగ సంపర్క జీవులకు ముప్పు ఎక్కువగా పొంచి ఉందని తెలిపింది.

**ప్రపంచ ఆహారోత్పత్తిలో తేనెటీగల పాత్ర ఏమిటి? తేనెటీగలు లేకపోతే ఏమవుతుంది?**

తేనెటీగలపై ఆధారపడిన ఆహారోత్పత్తి ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచంలోని మొత్తం వ్యవసాయ భూమిలో 35 శాతం లేదా మానవ ఆహార ఉత్పత్తిలో మూడింట ఒక వంతు తేనెటీగల వంటి జీవులపై ఆధారపడి ఉంటుంది.పుప్పొడి రేణువులు ఒక పుష్పం నుంచి మరో పుష్పం కీలాగ్రానికి చేరినప్పుడు పరాగ సంపర్కం జరుగుతుంది. దీని వల్ల కాయలు, గింజలు తయారవుతాయి. తేనెటీగలు, సీతాకోకచిలుకల వల్లే 80 శాతం మొక్కల పరాగ సంపర్కం జరుగుతుందని ఐక్యరాజ్యసమితి తన నివేదికలో పేర్కొంది.పువ్వు నుంచి మకరందాన్ని సేకరించేప్పుడు తేనెటీగల పాదాలకు అంటుకునే పుప్పొడి, అవి పక్కనే ఉన్న పూలపై వాలినప్పుడు వాటికి వ్యాపిస్తుంది.అడవులు, ఒయాసిస్‌ల (ఎడారి ప్రాంతాల్లో పచ్చదనం, నీటి వనరులుండే ప్రాంతం) విస్తరణకు ఇదే ప్రధాన కారణం. ఒక పువ్వు నుంచి పుప్పొడిని ఇతర పూలకు చేర్చడం ద్వారా తేనెటీగలు మొక్కలకు గొప్ప సాయం చేస్తున్నాయని చెప్పవచ్చు."తేనెటీగలు లేకపోతే, కూరగాయాలు, నూనె గింజల వంటి పంటలు మాత్రమే కాకుండా, బాదం, వాల్‌నట్, కాఫీ, కొకో బీన్స్, టమోటాలు, యాపిల్స్ తదితర మొక్కల పరాగ సంపర్కం దెబ్బతింటుంది. ఇది మానవ ఆహారంలో పోషకాహార లోపానికి దారితీస్తుంది" అని ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొంది.కాబట్టి, తేనెటీగలు కేవలం తేనె ఉత్పత్తికి మాత్రమే కాకుండా ప్రపంచ ఆహార ఉత్పత్తికి చాలా కీలకం.అంతరించి పోయిందనుకున్న ఈ 'పర్వత రత్నం' మళ్లీ కనిపించింది, ఎక్కడంటే.

**బిడ్డ చనిపోయి మూడు నెలలైనా మరిచిపోలేక పోతున్న తల్లి చింపాంజీ, ఏం చేసిందంటే**

**బర్డ్ ఫ్లూ అంటే ఏంటి, ఈ వైరస్ సోకిన ఆవు పాలు తాగొచ్చా?**

**తేనెటీగల ప్రాముఖ్యత**

"మనుషులు తేనెటీగలను మాత్రమే కాదు, ఎన్నో కీటకాలను జీవులుగా పరిగణించరు. ఈ ప్రపంచంలో తేనె ఇవ్వడానికి మాత్రమే తేనెటీగలు ఉన్నాయని చాలా మంది అనుకుంటారు" అని కాలమిస్ట్,ఎ.షణ్ముకానందం అన్నారు."ఈ ప్రపంచమంతా కీటకాలతో నిండిపోయి ఉంది. ఇప్పటికీ చాలా కీటక జాతులను కనుక్కోలేదు. కీటకాల్లో తేనెటీగలు చాలా ముఖ్యమైనవి. అవి సేకరించి పెట్టే తేనెను మనుషులు మధురంగా భావిస్తారు. దాని ఔషధ గుణాల గురించి తర్వాత మాట్లాడుకుందాం" అని ఆయన అన్నారు."పరాగ సంపర్కం కోసం మనుషులు తేనెటీగలను కాపాడాలి. అవి ప్రపంచంలోనే అత్యుత్తమ పరాగ సంపర్క జీవులు. తేనెటీగల వల్ల పరాగ సంపర్కం జరగకపోతే మొక్కలపై తీవ్ర ప్రభావం పడుతుంది. అప్పుడు ఆహారోత్పత్తి కూడా తగ్గిపోతుంది. అది మానవ జాతి వినాశనానికి నాంది అవుతుంది" అని షణ్ముకానందం అన్నారు."పూలల్లోని పుప్పొడి, మకరందం రెండూ తేనెటీగలకు ఆహారం, అవి ఆకలిగా ఉన్నప్పుడు వాటిని ఆహారంగా తీసుకుంటాయి. పూలు వికసించని శీతాకాలంలో ఆహార కొరతను అధిగమించేందుకు తేనెటీగలు తేనెను సేకరిస్తాయి. నృత్యం ద్వారా అవి పూలు లేదా మకరందం దొరికే దిశను తెలియజేయగలవు" అని షణ్ముకానందం చెప్పారు.ఉదాహరణకు, తేనెటీగలు ఎత్తులో ఎగురుతూ తోకను ఊపితే సూర్యుడి దిశలోనే ఆహారం ఉందని, కిందకు చూస్తూ తోక ఊపితే సూర్యుడికి వ్యతిరేక దిశలో ఆహారం ఉందని అర్థం.జంతువుల ప్రవర్తనపై అధ్యయనం చేసిన నిపుణులు కార్ల్ వాన్ ఫ్రిష్ తేనెటీగల నృత్యం గురించి వివరించారు. కీటకాలపై చేసిన పరిశోధనలకు గానూ 1973లో ఆయనకు నోబెల్ బహుమతి లభించింది."తేనెటీగలు ఎక్కువ సువాసన వెదజల్లే అందమైన మల్లె, గులాబీ వంటి పూల కోసం వెతకవు. తేనెటీగలు ఎక్కువగా మామిడి పూలు, పొద్దుతిరుగుడు పూలు, నువ్వులు, మునగ పూల వంటి వాటి కోసం వెతుకుతాయి. ఏ రుతువులో ఏ పూలు పూస్తాయో కూడా వాటికి తెలుసు.వాసనను పసిగట్టడం ద్వారా కూడా తేనెటీగలు పూలు, లేదా తమ ఆహారం ఎక్కడుందో గ్రహిస్తాయి. ఇవి అత్యంత లౌక్యం కలిగిన జీవులు. అవి ప్రత్యేకమైన పూలను పసిగట్టి, వాటి నుంచి మాత్రమే మకరందాన్ని సేకరిస్తాయి. ప్రతి ఒక్కటీ తేనెను సేకరిస్తాయి. అత్యాధునిక ఇంజనీరింగ్ పరిజ్ఞానంతో నివసించేందుకు వీలుగా తేనెతుట్టెను నిర్మించుకుంటాయి.అలాంటి తేనెటీగలను మనుషులు చాలా సాధారణ కీటకాలుగా భావిస్తారు. వాటి గురించి కనీసం పట్టించుకోకుండా, వాటిన నాశనం చేసేందుకు సిద్ధంగా ఉంటారు" అని షణ్ముకానందం చెప్పారు.



**సెక్స్ సమస్యలను తీర్చే ఈ సముద్ర జీవులకు ఎందుకంత డిమాండ్?**

**ఆకు పసరుతో సొంతంగా వైద్యం చేసుకున్న ఒరంగుటాన్.. ఎప్పుడూ చూడని దృశ్యం ఇది..**

**ఎంపాక్స్ వ్యాధి ఏంటి? ఇది మళ్ళీ ఎందుకు విజృంభిస్తోంది?**

**కాలమిస్ట్, వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ షణ్ముకానందం**

**తేనెటీగలకు పొంచివున్న ప్రమాదాలు**

మానవుల వల్ల ఎన్ని విధాలుగా తేనెటీగలు అంతరించిపోతున్నాయో వివరించారు డాక్టర్ ప్రియదర్శనన్ ధర్మరాజన్. ఆయన అశోకా ఫౌండేషన్ ఫర్ ఎకాలజీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ రీసర్చ్ సీనియర్ స్పెషలిస్ట్‌గా ఉన్నారు.బెంగళూరుకు చెందిన అశోకా ఫౌండేషన్ బయోడైవర్సిటీ కన్జర్వేషన్ (జీవవైవిధ్య పరిరక్షణ), సస్టైనబుల్ డెవలప్‌మెంట్‌లో పరిశోధన చేస్తోంది.

**వాతావరణ మార్పులు**

"వాతావరణ మార్పు ఒక ముఖ్యమైన సమస్య. వాతావరణంలో మార్పుల కారణంగా ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల తేనెటీగల జీవక్రియ రేటు కూడా పెరుగుతుంది. దీనివల్ల ఆహార సేకరణకు తేనెటీగలు సాధారణం కంటే ఎక్కువ శక్తిని ఖర్చు చేస్తాయి.తేనెటీగలు తాము సేకరించిన తేనెను తేనెతుట్టెలో పోసి, ఆ తడిని ఆరబెట్టుకునేందుకు రెక్కలను ఊపుతాయి. దీని ద్వారా అవి తేనెతుట్టె ఉష్ణోగ్రతను సమతుల్యంగా ఉంచుతాయి. తుట్టెలో ఉష్ణోగ్రతలు పెరిగితే అవి బతకడం కష్టమవుతుంది.అలాగే, వాతావరణ మార్పులు పూల ఉత్పత్తిని కూడా ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు, వసంత రుతువులో పూలు ముందుగా పూస్తే తేనెటీగలు వాటి నుంచి ఆహారం సేకరించుకోలేవు. తద్వారా వసంత రుతువులో అవి ఆహారం లేక చనిపోతాయి" అని డాక్టర్ ప్రియదర్శనన్ చెప్పారు.పొద్దుతిరుగుడు మొక్క పరాగ సంపర్కంలో తేనెటీగలు కీలకపాత్ర పోషిస్తాయి. పొద్దుతిరుగుడు పూలు వికసించే సమయంలో పరాగ సంపర్కం బాగా జరిగితే అధిక దిగుబడులు వస్తాయి.గత ఏడాది తమిళనాడులోని తెన్‌కాశీ జిల్లాలో 500 ఎకరాల్లో పొద్దుతిరుగుడు సాగు చేశారు. కానీ, తేనెటీగల సంఖ్య బాగా తగ్గిపోవడంతో తమిళనాడు వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు కృత్రిమ పరాగ సంపర్కానికి సంబంధించిన రెండు పద్ధతులను నేర్పించి అమలు చేశారు.కానీ, ఇలాంటి కృత్రిమ పరాగ సంపర్క పద్ధతులు అంత ప్రభావవంతమైనవి కావు. పంట దిగుబడి, నాణ్యత, పోషకాలు తగ్గుతాయి. అలాగే, జీవవైవిధ్యానికి కూడా పెద్దగా ప్రయోజనం ఉండదని డాక్టర్ ప్రియదర్శనన్ చెప్పారు.

**ఈ అరుదైన పాములు 2,000 కి.మీ. దాటి సూరత్ ఎలా చేరుకున్నాయి?**

**ఏడేళ్ల పాటు దీన్ని మగ హిప్పో అనుకున్నారు, కానీ..**

**జర్మనీకి 20 వేల ఏనుగులను పంపిస్తామని బోట్స్‌వానా ఎందుకు హెచ్చరించింది?**

**డాక్టర్ ప్రియదర్శనన్ ధర్మరాజన్ పురుగుమందుల వాడకం**

"కొన్ని రకాల పురుగుమందులు, కలుపు నివారణ మందులు వాడడం వల్ల తేనెటీగలు చనిపోవచ్చు, లేదా బలహీనంగా మారవచ్చు. నన్నడిగితే, అవి తేనెటీగల నాశనానికి ప్రధాన కారణమని చెబుతా" అని డాక్టర్ ప్రియదర్శనన్ చెప్పారు.తేనెటీగల ఆవాసాల్లో మార్పు "తేనెటీగలు ఆహారం, పరాగ సంపర్కం కోసం పూలు, మొక్కలపైకి వాలుతాయి. పంటలు పండే భూములు నాశనమైతే అవి కూడా ఆహారం లేక అంతిరించిపోతాయి. తేనెటీగలలో అడవి తేనెటీగ రకాలు ఎక్కువగా ఉంటాయి. సాధారణ తేనెటీగల తరహాలో కాకుండా, అడవి తేనెటీగలకు పెద్ద ఆవాసం అవసరం. ఒకవేళ అడవులు, చెట్లు నాశనమైతే, వాటి ఆవాసాలు, ఆహార సేకరణ ప్రదేశాలు కూడా నాశనమవుతాయి.విదేశాల్లో అయితే, నగరాల్లోనూ తేనెటీగల కోసం పరాగ సంపర్క ప్రదేశాలను, పార్కులను ఏర్పాటు చేస్తారు. అలాంటి విధానాలను ఇక్కడ కూడా అమలు చేయాలి. గ్రామాల్లోని చిన్నచిన్న అడవులను కాపాడాలి" అని డాక్టర్ ప్రియదర్శనన్ అన్నారు.

**'తేనెటీగల చుట్టూనే ప్రపంచం'**

తేనెటీగల సంఖ్య తగ్గితే, మొదట ప్రభావం పడేది మనుషులపైనేనని కాలమిస్ట్, వైల్డ్‌లైఫ్ ఫోటోగ్రాఫర్ షణ్మకానందం హెచ్చరిస్తున్నారు."మానవ జాతి మనుగడకు ముందే, మిలియన్ సంవత్సరాల కిందటే ఈ ప్రపంచంలో కీటకాలు ఉన్నాయి. మనుషులు దీనిని గ్రహించి ప్రకృతితో మమేకమై జీవించినప్పుడే సస్టైనబుల్ డెవలప్‌మెంట్ సాధ్యమవుతుంది.మన చుట్టూ ఉన్న పచ్చని అడవులు, చెట్లు, మొక్కలను సంరక్షించడం ద్వారా తేనెటీగలు, కీటకాల మనుగడకు అనువైన వాతావరణాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. మనిషి దానిని గుర్తెరిగి ప్రవర్తించాలి" అని ఆయన అన్నారు.

# 2వ తేదీన జన్మించిన వారి జీవితం ఎలా ఉంటుందో తెలుసావారి క్యారెక్టర్ ఇదేనంట!





న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం. న్యూమరాలజీ ప్రకారం పుట్టిన తేదీని బట్టి ఆ వ్యక్తి స్వభావం చెప్పవచ్చు అంటారు. ముఖ్యంగా పుట్టిన తేదీ ఆధారంగా ఒక్కో వ్యక్తిపై ఒక్కో సంఖ్య ప్రభావం ఉంటుంది. కాగా, ఇప్పుడు మనం ఏ నెల అయినా సరే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల స్వభావం ఎలా ఉంటుంది. వారి క్యారెక్టర్, గుణ గణాల గురించి తెలుసుకుందాం.

1 / 5

సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు. సంఖ్యాశాస్త్రం ప్రకారం రెండో తేదీన జన్మించిన వారు చాలా మొండిగల వ్యక్తులంట. అంతే కాకుండా తమకు నచ్చినది ఏదైనా సరే వదులుకోవడానికి అస్సలే ఇష్టపడరంట. అంతే కాకుండా వీరికి కోపం చాలా ఎక్కువగా ఉండటమే కాకుండా ధైర్యంకూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు సంఖ్యాశాస్త్ర నిపుణులు.



2 / 5

అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు. అలాగే రెండో తేదీన జన్మించిన వ్యక్తుల ఎప్పుడూ కొత్త విషయాలను నేర్చుకోవడానికే ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తారంట. అంతే కాకుండా వీరు ఏ రంగంలో ఉన్నా సరే మంచి పురోగతి సాధిస్తారు. వీరికి అదృష్టం కూడా ఎక్కువే ఉంటుందని చెప్తున్నారు నిపుణులు.

3 / 5

అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట. అదే విధంగా రెండో తేదీలో జన్మించిన వారు తమ జీవితంపై ఒక మంచి క్లారిటీతో ఉంటారంట. ముందే తమ భవిష్యత్తుగు సంబంధించిన ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు



సాగుతారంట. అంతే కాకుండా ఈ తేదీలో జన్మించిన వారికి కష్టపడే తత్వ కూడా ఎక్కువే ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. చిన్న చిన్న విషయాలకే అస్సలే తొందరపడంట.

4 / 5

రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట. రెండో తేదీన జన్మించిన వారు చాలా మంచి స్వభావం కలిగి ఉంటారంట. వీరు తమ జీవితంలో చాలా కష్టపడతారంట. కానీ విజయం త్వరగా రాదు. అయితే, ఒకసారి విజయం వస్తే.. అది శాశ్వతం. వారి జీవితం నిశ్శబ్ద విజయయాత్ర లాంటిది. కళాత్మకం కాకపోయినా, అది నిబద్ధతతో నిండి ఉంటుందని వారు తెలులుతున్నారు. వీరు చాలా సహనంగా ఓపికగా ఉంటారంట.

# గృహ ప్రవేశం రోజు అస్సలే ఈ తప్పులు చేయకూడదంట చేస్తే అంతే ఇక






వ్యక్తులపై, కుటుంబంపై వాస్తు అనేది చాలా ఎఫెక్ట్ చూపిస్తుంటుంది. అందుకే వాస్తు బాగుండేలా చూసుకోవాలని చెబుతుంటారు. లేకపోతే చాలా కష్టాలు నష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాస్తు శాస్త్ర నియమాలు సరిగ్గా పాటిస్తే మంచి ఫలితాలు పొందడమే కాకుండా, చాలా శుభప్రదంగా కూడా ఉంటుంది. కాబట్టి పండితులు తప్పకుండా వాస్తు నియమాలు పాటించాలని చెబుతుంటారు. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. ముఖ్యంగా కొత్తగా ఇల్లు నిర్మించుకునే సమయంలో లేదా, కొత్త ఇంట్లోకి గృహ ప్రవేశం చేయబోతున్న సమయంలో చాలా జాగ్రత్తగా వాస్తు నియమాలు పాటించాలంట. లేకపోతే మీరు చేసే ఈ చిన్న తప్పులే భవిష్యత్తులో మీ ఇంటి ఆనందాన్ని, శ్రేయస్సును దూరం చేసే అవకాశం ఉండటమే కాకుండా, అనేక ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అందుకే అసలు గృహ ప్రవేశం చేస్తున్నప్పుడు ఎలాంటి తప్పులు చేయకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.

1 / 5


గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు. గృహ ప్రవేశం చేస్తున్న వారు వాస్తు శాస్త్రం ప్రకారం ఆ రోజు నీలి రంగు దుస్తులు లేదా నలుపు రంగు దుస్తులను అస్సలే ధరించకూడదంట. వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం రోజు ఈ రంగు దుస్తులు ధరించడం శుభ ప్రదం కాదు అంటున్నారు పండితులు.

2 / 5

అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట. అదే విధంగా నూతన గృహ ప్రవేశం రోజున మరో తప్పు కూడా అస్సలే చేయకూడదంట. మీరు వాస్తు శాస్త్రాన్ని నమ్మినట్లు అయితే ఈ రోజున అస్సలే కుటుంబ సభ్యులు ఎవరూ కూడా ఖాళీ చేతులతో ఇంట్లోకి ప్రవేశించకూడదంట. కుటుంబ సభ్యులందరి చేతుల్లో బియ్యం, పండ్లు, పూల వంటివి ఉండాలంట. ఇది చాలా మంచిఫలాలితాలను ఇస్తుందంట.

3 / 5

అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు



తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట. అలాగే వాస్తు శాస్త్రం ప్రకారం గృహ ప్రవేశం చేసేటప్పుడు తప్పకుండా కుడి పాదాన్నే ముందు పెట్టాలంట. ఎట్టి పరిస్థితుల్లో ఎడమకాలు పెట్టి గృహ ప్రవేశం చేయకూడదంట. కుడి పాదం పెట్టి కొత్త ఇంట్లోకి అడుగు పెట్టడం వలన అనేక శుభ ఫలితాలు కలుగుతాయంట.

4 / 5

అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు. అలాగే గృహ ప్రవేశం చేసే రోజు గోమాతను ఇంటిలోకి ముందుగా ప్రవేశ పెట్టడం వలన అన్ని విధాలుగా కలిసి వస్తుందంట. అంతే కాకుండా ఈ రోజు మీ ఇంటి ఆడపిల్లకు బట్టలు పెట్టి, ఆమెకు బియ్యం పోయడం పూజించడం కూడా చాలా శుభప్రదం అంటున్నారు పండితులు.

# వర్షాకాలంలో ఈ ఆహారాన్ని తింటే ఫుడ్ పాయిజన్ అయ్యే ప్రమాదం పొంచి ఉంది సుమా

వర్షాకాలంలో వాతావరణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. అయితే ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యం. ఈ సీజన్‌లో ఫుడ్ పాయిజనింగ్ ప్రమాదం చాలా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో వర్షాకాలంలో కొన్ని రకాల ఆహారపదార్థాలను తినవద్దు. ఎందుకంటే కొన్ని రకాల ఆహార పదార్థాలను తినడం వలనా ఆరోగ్యానికి హానికరమ. వర్షాకాలం ఆహ్లాదంగా, చల్లగా ఉంటుంది. అయితే ఈ కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సమయంలో గాలిలో తేమ పెరుగుతుంది. ఇది బ్యాక్టీరియా , ఫంగస్ పెరుగుదల ప్రమాదాన్ని పెంచుతుంది. అందుకే వర్షాకాలంలో ఆహారం త్వరగా చెడిపోతుంది. ఫుడ్ పాయిజనింగ్, డయేరియా, టైఫాయిడ్, కలరా వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదం పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే వర్షాకాలంలో కనిపించిన ప్రతిదీ తినడం సరైనది కాదు. కనుక వర్షాకాలంలో ఏ ఆహారపదార్థాలను తినకూడదో నిపుణుల సలహా ఏమిటో తెలుసుకుందాం.. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావం ఉండదు. ఫుడ్ పాయిజనింగ్‌ను నివారించవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ అంటే ఏమిటి? ఫుడ్ పాయిజనింగ్ అనేది కలుషితమైన లేదా బ్యాక్టీరియా సోకిన ఆహారం లేదా నీటిని తీసుకోవడం వల్ల సంభవించే సాధారణ సమస్య. అదే సమయంలో ఇది తీవ్రమైన ఆరోగ్య సమస్య. ఇది సాధారణంగా వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, జ్వరం, బలహీనత వంటి సమస్యలను కలిగిస్తుంది. వర్షాకాలం , వేసవి కాలంలో దీని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఎందుకంటే తేమ, వేడి కారణంగా బ్యాక్టీరియా వేగంగా పెరుగుతుంది. దీనిని ఎలా నివారించాలో నిపుణులు చెప్పిన




విషయాలు తెలుసుకుందాం. నిపుణులు ఏమంటున్నారు? వర్షాకాలంలో వాతావరణం మారుతుందని, దీనివల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశాలు ఉంటాయని గంగారామ్ హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ ఫరేహా షానమ్ అంటున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం తినవద్దు. పండ్లు లేదా వండని ఆహారాలను, పచ్చి వస్తువులు వంటి వాటిని తినే సమయంలో జాగ్రత్త తీసుకోవాలి.

### మునగ విత్తనాలు ఇలా ట్రై చేయండి.. ఒత్తైన జుట్టు మీ సొంతం

నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఫరేహా షానమ్ ఇంకా మాట్లాడుతూ స్ట్రీట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. ముఖ్యంగా పానీ పూరి, పుదీనా నీరు వంటి నీళ్ళు ఎక్కువగా ఉండేవి.. మారుతున్న వాతావరణంలో ఈ పదార్థాలు ఇన్ఫెక్షన్‌కు కారణమవుతాయి, దీనివల్ల చర్మ అలెర్జీలు కూడా వస్తాయి. వీలైతే వర్షాకాలంలో ఇంట్లో వండిన ఆహారాన్ని మాత్రమే తినాలని.. వీలైనంత వరకు నాన్-వెజ్‌కు దూరంగా ఉండాలని డైటీషియన్ ఫరేహా షానమ్ సూచించారు. ఫుడ్ పాయిజనింగ్ అయినప్పుడు ఏమి తినాలి? త్రాగాలి? వర్షాకాలంలో మీకు లేదా ఇంట్లో ఎవరికైనా ఫుడ్ పాయిజన్ అయితే తినే ఆహారంలో కొన్ని విషయాలను చేర్చుకోవడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. హెల్త్‌లైన్ ప్రకారం ఫుడ్ పాయిజనింగ్ వల్ల వాంతులు, విరేచనాల సమస్య ఏర్పడుతుంది. అప్పుడు శరీరంలో నీటి కొరత ఉంటుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి ఎలక్ట్రోలైట్ , ద్రవ పదార్థాలను తీసుకోవాలి. దీనితో పాటు తక్కువ ఫైబర్, తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని తినాలి. బియ్యం, అరటిపండు, సాదా బంగాళాదుంపలు, ఓట్ మీల్ వంటి వాటిని తినే ఆహారంలో చేర్చుకోవాలి.

# డయాబెటిస్, అధిక బరువుకు చెక్ నెల రోజులు ఈ ఒక్కటి మానేస్తే చాలు!



ప్రతిరోజూ మనం తాగే టీ, కాఫీ నుండి తినే ప్రతి ఆహారం వరకు, చక్కెర ఒక భాగమైపోయింది. ఆధునిక ఆహారపు అలవాట్లలో మనం ఎక్కువగా తీసుకునే పదార్థం చక్కెర. ఇది తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, అధికంగా చక్కెర వాడితే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఒక నెల రోజుల పాటు చక్కెరను పూర్తిగా మానేస్తే మీ శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయో ఈ కథనంలో చూద్దాం. చక్కెరలో అధిక కేలరీలు ఉంటాయి. ఇవి మన శరీరంలో కొవ్వు రూపంలో పేరుకుపోతాయి. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరానికి అధిక కేలరీలు చేరవు. దీంతో బరువు తగ్గడం మొదలవుతుంది. ముఖ్యంగా, పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు తగ్గి, మీ శరీరం మరింత అందంగా మారుతుంది.

### చక్కెర జబ్బు ముప్పు తగ్గుతుంది

అధిక చక్కెర వాడకం ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది. ఇది చక్కెర జబ్బు వచ్చే అవకాశాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీంతో ఇన్సులిన్ సున్నితత్వం మెరుగుపడుతుంది. చక్కెర జబ్బు వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

### శక్తి స్థిరంగా ఉంటుంది

చక్కెర తక్షణ శక్తిని ఇస్తుంది. కానీ, ఇది త్వరగా అలసటను కూడా తెస్తుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, శరీరం సహజ శక్తి వనరులైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలపై ఆధారపడుతుంది. దీనివల్ల ఎక్కువ సేపు శక్తి ఉంటుంది. రోజంతా అలసట లేకుండా ఉత్సాహంగా ఉండగలరు.

### చర్మ సమస్యలు తగ్గుతాయి

చక్కెర శరీరంలో వాపును పెంచుతుంది. దీనివల్ల మొటిమలు, దద్దుర్లు, చర్మం త్వరగా ముడతలు పడటం వంటి సమస్యలు వస్తాయి. ఒక నెల చక్కెరను తినకపోతే, చర్మం మృదువుగా, కాంతివంతంగా మారుతుంది. అంతేకాదు, చర్మంపై నూనె ఉత్పత్తి కూడా తగ్గుతుంది.

### మానసిక ఒత్తిడి తగ్గుతుంది

చక్కెర మెదడుకు తాత్కాలిక సంతోషాన్ని ఇస్తుంది. కానీ, ఆ తర్వాత మానసిక ఒత్తిడిని, కోపాన్ని పెంచుతుంది. చక్కెరను మానేసిన తర్వాత, మానసిక ఒత్తిడి తగ్గుతుంది. మనసు ప్రశాంతంగా ఉంటుంది. మీ నిద్ర కూడా మెరుగుపడుతుంది. ఇది మీ మానసిక ఆరోగ్యాన్ని మరింత పెంపొందిస్తుంది.

### రక్తపోటు నియంత్రణలో ఉంటుంది

అధిక చక్కెర వాడకం రక్తపోటును పెంచుతుంది. ఒక నెల చక్కెరను మానేస్తే, రక్తపోటు తగ్గి, గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.

### పళ్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది

పళ్లు పుచ్చిపోవడానికి, పళ్లలో చీము పట్టడానికి చక్కెర ప్రధాన కారణం. ఒక నెల రోజుల పాటు చక్కెరను మానేస్తే, పళ్లలో బ్యాక్టీరియా పెరుగుదల తగ్గుతుంది. పళ్ల సమస్యలు కూడా తగ్గుతాయి. ఒక నెల చక్కెరను మానేయడం వల్ల మీ శరీరానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. బరువు తగ్గడం, ఆరోగ్యకరమైన చర్మం, మంచి మానసిక స్థితి, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గడం వంటివి ఇందులో ఉన్నాయి. చక్కెరను మానేయడం సవాలుగా ఉన్నప్పటికీ, దాని ప్రయోజనాలు చాలా గొప్పవి. కాబట్టి, మీ ఆహారంలో సహజమైన తీపిని చేర్చుకుని, చక్కెర వినియోగాన్ని తగ్గించడానికి ప్రయత్నించండి.

# ఒత్తైన మెరిసే జుట్టు కావాలా మునగ విత్తనాలు ట్రై చేయండి ఎలా ఉపయోగించాలంటే



మునగాకు మునగ కాయ, మునగపువ్వులో మాత్రమే కాదు మునగ విత్తనాల్లో కూడా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా జుట్టు పెరిగేందుకు మునగ విత్తనాలు ఎంతగానో ఉపయోగపడతాయి. జుట్టు పెరుగుదల కోసం రసాయనాలతో నిండిన ఉత్పత్తులతో విసిగిపోయివారు జుట్టు పెరుగుదల కోసం మునగ గింజలను ఉపయోగించండి. పురాతన ఆయుర్వేదంలో వీటిని జుట్టు పెరుగుదల కోసం ఉపయోగించేవారు. ఈ రోజు ఎలా వాటిని ఉపయోగించాలో తెలుసుకుందాం.. మునగ గింజలలో కూడా పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి జుట్టుకు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి. వీటిల్లో జింక్, ఐరన్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్లు %ూ, జు , జ% లు అధికంగా ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యకరమైన జుట్టు, బలమైన జుట్టు కుదుళ్లకు కీలకమైనవి. జింక్ జుట్టు కుదుళ్ల మరమ్మత్తును చేస్తుంది. ఐరన్ తల చర్మంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. ఒమేగా-3లు జుట్టు పొడిబారడం తగ్గిస్తుంది. మోరింగ సీడ్ ఆయిల్ స్కాల్ప్ మసాజ్: మునగ గింజలు నూనె రూపంలో కూడా దొరుకుతుంది. ఇది జుట్టుకు అత్యంత ప్రభావవంతమైన నూనె. మునగ గింజల నూనె తేలికైనది, జిడ్డు లేనిది, యాంటీఆక్సిడెంట్లు, పోషకాలతో నిండి ఉంది. ఈ నూనెను ఎలా ఉపయోగించాలంటే రెండు టేబుల్ స్పూన్ల మునగ గింజల నూనెను వేడి చేయండి. జుట్టును విభాగాలుగా విడదీసి, నేరుగా నూనెను తలకు అప్లై చేయండి. రక్త ప్రసరణను పెంచడానికి 5-10 నిమిషాలు వృత్తాకారంగా సున్నితంగా మసాజ్ చేయండి. కనీసం 1 గంట లేదా రాత్రంతా అలాగే ఈ నూనెని ఉంచండి. తర్వాత తేలికపాటి షాంపూతో జుట్టుని శుభ్రం చేసుకోండి. ఇలా వారానికి రెండు సార్లు చేయడం వలన జుట్టు మందంగా ఒత్తుగా పెరుగుతుంది.

### నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

వివాహ వేడుకలో వీనుల విందుగా హరినామ సంకీర్తన.. వీడియో వైరల్

దేశంలోని మహిమాన్విత హనుమాన్ ఆలయాలు ఎక్కడ ఉన్నాయంటే..

ఎముకలు బలహీనంగా ఉన్నాయా.. ఈ కూరగాయలను తినే ఆహారంలో చేర్చుకోండి..

మునగ గింజల హెయిర్ మాస్క్: మునగ గింజల పొడిని ఉపయోగించడం వల్ల నిస్తేజంగా, పెళుసుగా ఉండే జుట్టు కుదుళ్ళను పునరుద్ధరించవచ్చు. జుట్టులోని తేమ సమతుల్యతను పునరుద్ధరించవచ్చు. ఎలా ఉపయోగించాలంటే .. 2 టేబుల్ స్పూన్ల మునగ గింజల పొడి, 1 టేబుల్ స్పూన్ కలబంద జెల్ లేదా పెరుగు, 1 టేబుల్ స్పూన్ తేనె తీసుకుని దీనిలో కొన్ని చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ వేసుకుని వీటన్నిటిని మెత్తని పేస్ట్‌లా కలపండి. ఈ మిశ్రమాన్ని తలకు.. జుట్టు పొడవునా సమానంగా అప్లై చేయండి. తర్వాత 30-45 నిమిషాలు అలాగే ఉంచండి. అనంతరం జుట్టుని చల్లటి నీరు, తేలికపాటి షాంపూతో శుభ్రం చేసుకోండి. .. ఖాళీ కడుపుతో ప్రతిరోజూ 1-2 విత్తనాలతో ప్రారంభించండి. వాటిని పచ్చిగా తినండి లేదా గోరువెచ్చని నీటితో వేసుకుని తెసుకోండి. అంతేకాదు మునగ విత్తనాలను చూర్ణం చేసి స్మూతీలు, సూప్‌లు లేదా సలాడ్‌లకు కూడా జోడించవచ్చు. ఇలా తీసుకోవడం వలన కాలక్రమేణా పోషకాల శోషణ, హార్మోన్ల సమతుల్యత , రక్త ప్రసరణను పెంచుతుంది,ఇవన్నీ జుట్టు పెరుగుదలకు కీలకమైనవి. హెచ్చరిక: మునగ గింజలు శక్తివంతమైనవి. తక్కువ పరిమాణంలో ప్రారంభించే మందు వైద్యుడిని సంప్రదించండి, ముఖ్యంగా గర్భవతి లేదా మందులు తీసుకునేవారు తప్పని సరిగా వైద్య సలహా తీసుకోవాలి. జుట్టు పెరుగుదల కోసం ఎలా జుట్టు సంరక్షణ దినచర్యలో భాగంగా మునగ గింజలను చేర్చుకోవడం వలన బలమైన, ఆరోగ్యకరమైన జుట్టును పొందడానికి సహజమైన, ఖర్చుతో కూడుకున్న మార్గం. మునగ గింజల నూనెను రాసుకున్నా, మాస్క్ తయారు చేసుకున్నా, స్మూతీలుగా తీసుకున్నా ఫలితం కనిపించాలంటే విడవకుండా 4-6 వారాల ఉపయోగించాలీ. అప్పుడే తగిన ఫలితం కనిపిస్తుంది.